


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 132 | కర్నూలు | ఆదివారం జూన్ 08, 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




## కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుదాం..

### ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు క్లాస్



అమరావతి: కూటమిపై ఎన్నో ఆశలతో ప్రజలు గెలిపించారని.. ఎమ్మెల్యేలు అందరూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దని, పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే విధంగా ఎమ్మెల్యేలు వ్యవహరించాలని కోరారు. తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు, ఎమ్మెల్యేలతో అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా సందర్భంగా జూన్ 12వ తేదీన అమరావతిలో 2 వేలమందితో ఓ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ తర్వాత కూడా ఏపీవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏం చేస్తున్నారనే సమాచారం తన దగ్గర ఉందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నేతలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చే నాటికి ఏపీలో ఉన్న పరిస్థితులు కూడా ప్రజలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. 2024 జూన్‌కి ముందు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని గుర్తుచేశారు. తాను నాలుగోసారి సీఎం అయ్యానని.. కానీ ఇలాంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని వెల్లడించారు సీఎం చంద్రబాబు.అయినా ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నామని తెలిపారు. మనం రాష్ట్ర సంక్షేమం కోసం యజ్ఞం చేస్తుంటే రాక్షసులు కొంతమంది భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఏపీలో గతంలో గంజాయి విచ్చలవిడిగా లభ్యం అయ్యేదని.. ఇప్పుడు కంట్రోల్ చేస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలు, గంజాయి, రౌడీయిజాన్ని నిర్దాక్షిణ్యంగా అణచి వేస్తామని.. ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మహానాడు ఈసారి బాగా జరిగిందని చెప్పారు. వచ్చే నెల నాటికి అన్ని కమిటీలు, రాష్ట్ర కమిటీలను నియామకం పూర్తి చేస్తామని తెలిపారు. యోగా డేను జయప్రదం చేయాలని కోరారు. కార్యకర్తలు యోగా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఏపీ గ్రీన్ కో ప్రాజెక్టు ఒక అద్భుతం: తెలంగాణ డిప్యూటీ సీఎం





ఏపీలోని కర్నూలు జిల్లాలో నిర్మితమవుతోన్న పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టు దేశానికి, ప్రపంచానికి మార్గదర్శిలా నిలిచిందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. దీనికి ఏపీని అభినందిస్తున్నానని ఆయన అన్నారు. తెలంగాణలో సింగరేణి బొగ్గు, థర్మల్ పవర్‌తో పాటు పెద్ద ఎత్తున గ్రీన్ ఎనర్జీ తీసుకోవాలని ఆలోచిస్తున్నామని అందుకోసమే, తెలంగాణ ప్రభుత్వం 2015 న్యూ ఎనర్జీ పాలసీ తెచ్చిందని మల్లు భట్టి విక్రమార్క(తెలంగాణలో 2029-30 నాటికల్లా కనీసం 20 వేల మెగా వాట్స్ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని భట్టి తెలిపారు. ఏపీలోని పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టును భట్టి ఇవాళ సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పాణ్యం మండలం పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉందని, రానున్న రోజుల్లో పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టు నుంచి వివిధ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేయవచ్చని ఆయన తెలిపారు. తెలంగాణలో కూడా ఇలాంటి పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు.. పిన్నాపురం గ్రీన్ కో ప్రాజెక్టును సందర్శించానని భట్టి తెలిపారు.పవర్ స్టోరేజ్ కోసం గ్రీన్ కో ప్రాజెక్టు వాడే టెక్నాలజీ అద్భుతంగా ఉందని, 4 వేల మెగా వాట్స్ సోలార్ పవర్, ఒక వెయ్యి మెగా వాట్స్ విండ్ పవర్, 1680 మెగా వాట్స్ జల విద్యుత్ ఉత్పత్తి చేసి పీక్ అవర్‌లో ఇతర రాష్ట్రాలకు సప్లై చేసేందుకు గ్రీన్ కో ప్రాజెక్టు సంసిద్ధంగా ఉందని భట్టి అన్నారు. గ్రీన్ కో ప్రాజెక్టులు దేశంలో ఇంకా రావాలని, వీటివల్ల దేశ జీడీపీ పెరుగుతుందని భట్టి స్పష్టం చేశారు.కాగా, జనవరిలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిన్నాపురంలోని గ్రీన్‌కో ప్రాజెక్టును సందర్శించారు. పనులను సమీక్షించారు. ఈ ప్రాజెక్టు వల్ల రాష్ట్రంతోపాటు దేశానికే మంచిపేరు వస్తుందని అన్నారు.

## పోలీసులే ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నారు: సజ్జల



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో రెడ్ బుక్ పాలన నడుస్తోందని వైసిపి నేత సజ్జల రామకృష్ణా రెడ్డి తెలిపారు. వ్యవస్థలన్నీ నాశనం చేశారని దుయ్యబట్టారు. ప్రశ్నించే గొంతులను తొక్కేస్తున్నారని, పోలీసులే ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేశామని గుర్తు చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైసిపి కార్యకర్త లక్ష్మీ నారాయణను సజ్జల, ఆ పార్టీ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా సజ్జల మీడియాతో మాట్లాడారు.రక్షించేవారే అరాచక శక్తులుగా మారారని, శాతవాహన కాలేజీని కూల్చేశారని, ఎమ్మెల్సీని కిడ్నాప్ చేసినట్టు వార్తలు వచ్చాయన్నారు. సమర్థులైన అధికారులను విఆర్‌లో ఉంచుతున్నారని తెనాలిలో దాడి చేసిన పోలీసులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సజ్జల ప్రశ్నించారు. పొలిటికల్ బాస్‌లు చెప్పినట్లు పోలీసులు నడుచుకుంటున్నారని దుయ్యబట్టారు. ఎవరైనా పోలీస్ స్టేషన్‌కు రావాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు.

## మహిళలను కించపరిస్తే సహించం..

### లోకేష్ స్ట్రాంగ్ వార్నింగ్



అమరావతి, జూన్ 7: అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి టీవీ జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను మంత్రి నారా లోకేష్ తీవ్రంగా తప్పుబట్టారు. అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి మీడియాలో వచ్చిన వార్తలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి స్పందించారు. రాజధాని మహిళలను అవమానిస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమంటూ హెచ్చరించారు. మహిళలను ఇంత ఘోరంగా అవమానిస్తారా అంటూ విరుచుకుపడ్డారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు. మహిళలను ఇంత ఘోరంగా మీడియా సాక్షిలో అవమానిస్తారా జగన్ అంటూ ప్రశ్నించారు. అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆకాశంపై ఉమ్మేయాలనుకుంటే, అది మీ మీదే పడుతుందన్నారు. అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందని తెలిపారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మరోసారి స్పష్టం చేశారు. భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని అన్నారు. మూడు రాజధానుల కపట కుట్ర పొత్తిళ్లలో తంతుంటే, జై అమరావతి అని నినదించిన శాంతమూర్తుల పవిత్ర భూమి రాజధాని అని చెప్పుకొచ్చారు.జగన్ అనే సైతాన్‌ను తరిమేసిన అన్ని మతాల దేవతలు, దేవుళ్లు కొలువైన రాజధాని అమరావతి అని అన్నారు. కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన దుర్మార్గుడికి మహిళల త్యాగాలు, గొప్పతనం ఏం తెలుస్తుంది అంటూ ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవించేలా పాఠాలు బోధిస్తున్నామని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తున్నామన్నారు.అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్ రెడ్డి గ్యాంగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో క్షమించమన్నారు. మహిళలను కించపరిచేలా చీర, గాజులు పెడతాం.. ఆడపిల్లలా ఏడొద్దు, తామేమి గాజులు తొడుక్కోలేదు.. వంటి మాటలు ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్ర మహిళలను అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో మహిళలని హింసించే మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయ రోగం పూర్తిగా నయం చేస్తామన్నారు. 'దేవతల రాజధాని అమరావతి.. దెయ్యం జగన్ పనిపడుతుంది' అంటూ మంత్రి ట్వీట్ చేశారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు.. ఎంపీ భరత్ క్లారిటీ

విశాఖపట్నం: జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవాన్నివిశాఖపట్నంలో ఘనంగా నిర్వహిస్తున్నామని విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి భరత్ తెలిపారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. విశాఖపట్నంలో జరిగే యోగా కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరవుతున్నారని చెప్పారు. విశాఖలో నిర్వహించే యోగాకు ప్రపంచ రికార్డ్ కోసం సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. విశాఖపట్నంలో ఎంపీ భరత్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం సౌత్ కోస్ట్ రైల్వేజోన్‌కి జీఎంని నియమించిందని విశాఖపట్నం ఎంపీ భరత్ వెల్లడించారు. విశాఖ రైల్వేస్టేషన్ అప్‌గ్రేడేషన్ జరుగుతుందని.. సుమారుగా రూ.500 కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు. రైల్వే జోన్ పనులు వేగవంతంగా చేస్తున్నామని అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీలో మార్పులు చేస్తున్నామని తెలిపారు. కచ్చితంగా మార్పులు ఉంటాయని వివరించారు. స్టీల్ ప్లాంట్, కాంట్రాక్ట్ కార్మికులను తొలగించింది వాస్తవమేనని.. అవసరమైన మేరకు కార్మికులను విధుల్లో ఉంచి మిగతా వారిని తొలగిస్తున్నారని వెల్లడించారు విశాఖపట్నం ఎంపీ భరత్.మళ్లీ బ్లాస్ట్, ఫర్నిస్ త్రీ, ప్రారంభిస్తారని.. అవసరమైతే ఆ సమయంలో కొంతమందిని విధుల్లోకి తీసుకునే అవకాశం ఉందని విశాఖపట్నం ఎంపీ భరత్ తెలిపారు. మంచి సామర్థ్యం ఉన్న కార్మికులను కూడా తొలగించే అవకాశం ఉందని..



ఈ విషయాన్ని వ ం ో న ా రి వరిశీలించాలని యాజమాన్యం ఇప్పటికే చెప్పిందని తెలిపారు. స్టీల్ ప్లాంట్‌ని లాభాల బాటలోకి తీసుకువచ్చేందుకు కార్మికులు, యాజమాన్యం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని విశాఖపట్నం ఎంపీ భరత్ పేర్కొన్నారు.

## ఛత్తీస్‌గఢ్ ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి



ఛత్తీస్‌గఢ్: బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. గత 3 రోజులుగా నేషనల్ పార్క్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఇప్పటికే మావోయిస్టు కేంద్ర కమిటీతో పాటు తెలంగాణ రాష్ట్ర కీలక సభ్యుడు మృతి చెందినట్లు తెలుస్తోంది. తాజాగా మరో ఐదుగురు మావోలను భద్రతా బలగాలు హతమార్చాయి. ఘటనాస్థలం నుంచి మృతదేహాలను, ఆయుధాలను బలగాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## భారతీ.. మీ ఆయన్ను అదుపులో పెట్టుకో.. అమరావతి మహిళల వార్నింగ్

అమరావతి, జూన్ 7: తుళ్లూరులో రాజధాని రైతులు, మహిళలు ఆందోళనకు దిగారు. సాక్షి ఛానల్‌లో వైసీపీ నేతలు పని గట్టుకుని అమరావతిపై విష ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విష ప్రచారంపై కార్యాచరణ కోసం రైతులు, మహిళలు సమావేశమయ్యారు. అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు నోరుపారేసుకున్నారు. ఇటువంటి చర్చ పెట్టినందుకు కొమ్మినేని శ్రీనివాసరావుపై.. అటువంటి వ్యాఖ్యలు ప్రసారం చేసినందుకు సాక్షి యాజమాన్యం మీద చట్టపరంగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని రైతులు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా తుళ్లూరు ఉద్యమ శిబిరం నుంచి పోలీస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆపై పోలీస్టేషన్‌లో కృష్ణంరాజు, సాక్షిపై ఫిర్యాదు చేశారు. రాజధాని ప్రాంత మహిళలను అవమానించిన వారిపై కఠిన చర్య లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం రాజధాని మహిళలు మాట్లాడుతూ.. అమరావతి రైతులు, మహిళలపై విషం చిమ్ముతారా అంటూ ఫైర్ అయ్యారు. సెక్స్ వర్కర్లు, వేశ్యలు అని నీచంగా మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. 'మీరంతా వచ్చి ఇక్కడ నీచమైన పనులు చేసి వెళ్లారా. మీ ఇళ్లల్లో ఆడవాళ్లు లేరా.. మిమ్మలను చెప్పుతో కొట్టాలి. మమ్మల్ని వేశ్యలు అంటారా, ఎయిడ్స్ కేంద్రాలు ఉన్నాయని అంటారా. గత ఐదేళ్లల్లో జగన్ చేసిన పాపాలకు 270 మంది రైతులు చనిపోయారు. ఆడవాళ్లను గౌరవించలేని వాడు అసలు మగాడే కాదు. భారతీ రెడ్డి ... మీ ఆయన్ను అదుపులో పెట్టుకో.. నిన్ను తిట్టినప్పుడు మేమంతా తప్పు అని చెప్పాం. ఇప్పుడు మీ సాక్షిలో మమ్మల్ని తిట్టిస్తావా. ఈ కార్యక్రమంపై భారతీ రెడ్డి



మాకు క్షమాపణ చెప్పాలి. మాధ్యమాల్లో నుంచి ఆ వీడియోను తొలగించాలి. 24 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే సాక్షి కార్యాలయాలను ముట్టడిస్తాం. కృష్ణం రాజు అనే వాడిని అరెస్టు చేయాలి. లేదంటే వాడి ఇంటికి వెళ్లి చెప్పులతో కొడతాం.

## ఎన్.ఎన్.ఎమ్.ఎస్, షైనింగ్ అవార్డులలో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు,

పెద్దకడబూరు, జూన్, 7( శ్రీ చక్ర):- పెద్దకడబూరు మండలానికి చెందిన ఏపీ మోడల్ స్కూల్ లో పన్నెండు మంది విద్యార్థులుఎన్.ఎన్.ఎమ్.ఎస్. పరీక్షల తుది జాబితాలో అర్హత సాధించారని ప్రిన్సిపాల్ రంగన్న తెలిపారు.తెలిపిన వివరాల ప్రకారంకె.ప్రణీత్ కుమార్, ఎం.సాయి అక్షయ, వి.అర్చన, ఎం.పార్థు,ఎం.రాజు,ఎం.రామ్ చరణ్,ఎం.అర్చన,టి.మోషన్న, జి.వీరేంద్ర రెడ్డి, జె. కైలాస్ నాథ్, బి.గాయత్రి,డి.ఖాజా భాషా వీరందరూ అర్హత సాధించారని ప్రిన్సిపల్ రంగన్న తెలిపారు.వీరికి సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు ఉపకార వేతనం లభిస్తుంది అని తెలిపారు. ఇక పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన నలుగురు విద్యార్థులు జి.పార్వతమ్మ,బి.కావేరి,ఆర్.సాయి పూర్విక,బి.సుమంత్ కుమార్ షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపిక అయ్యారు అని తెలియజేశారు.వీరు సోమవారం (9-06-2025) జిల్లా కేంద్రంలోని (కర్నూలు) బహుమతి ప్రధానోత్సవంలో గౌరవ కలెక్టర్, మాన్యశ్రీ మంత్రి గారి చేతుల మీదుగా మెడల్, ప్రశంసా పత్రం తో పాటు, 20,000 వేల రూపాయలను నగదు రూపంలో అందజేయనున్నారని తెలిపారు.ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్,పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



మంత్రాలయం, జూన్ 7,(శ్రీచక్ర ) : నియోజవర్గ కేంద్రమైన మంత్రాలయం లో త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక జామియ మసీదు ఇమామ్ ఖాజా బందేనమాజ్ అధ్వర్యంలో తెల్లవారుజామున నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అక్కడ నుండి ఈద్గ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం బక్రీద్ పండుగ ప్రాముఖ్యత గురించి ఇమామ్ చదివి వివరించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపుకున్నారు.అలాగే మంత్రాలయం మండలంలోని వివిధ గ్రామాల్లో బక్రీద్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు గాజుల బాష, సాబ్ జాన్, నూరు అహ్మద్, , ఖాజా హుస్సేన్ తాత, పింగాణి ఖాజా, షాబువలి, అక్బర్ వలి, భాష, నన్నే సాబ్, బాష, అక్బర్ వల్లి , నూర్ , రఫీ, చాంద్, ఖాజ , అమీన్ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### కర్నూలు సీనియర్, జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా న్యాయవాది సయ్యద్ షాబుద్దీన్ నియామకం



కర్నూల్ లీగల్, జూన్ 7( శ్రీ చక్ర ) : కర్నూలు సీనియర్ మరియు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా న్యాయవాది సయ్యద్ షాబుద్దీన్ ను నియమిస్తూ ప్రభుత్వ లీగల్ మరియు శాసన వ్యవహారాల న్యాయ కార్యదర్శి గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయవాది షాబుద్దీన్ పదవి బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి 3 సంవత్సరాల పాటు ప్రభుత్వం తరపున సివిల్ కేసులలో వాదిస్తారు. ఈయన నియామకం పట్ల కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు హరినాథ్ చౌదరి, వెంకటేశ్వర్లు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు వర్షం వ్యక్తం చేశారు.

## అగ్రహారం గ్రామంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బీవీ,



ఎమ్మిగనూరు, జూన్,7( శ్రీ చక్ర):- గోనెగండ్ల మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి గ్రామంలోని చేపట్టిన పలు అభివృద్ధి పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ గ్రామంలోని స్థానికులతో సమావేశమై గ్రామంలోని ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి ఎమ్మెల్యే స్వయంగా తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం గ్రామంలోని ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్రైస్తవులతో కలిసి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామంలో నిర్మాణం పూర్తయిన నీళ్ల ట్యాంకును పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు ఉన్నారు.





# సెకండరీ గ్రేడ్ టీచర్లకు బదిలీలు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి :ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక







కర్నూలు, జూన్ 7(శ్రీచక్ర): ఉపాధ్యాయ సంఘాల తో చర్చ జరిగిన సందర్భంగా విద్యా శాఖ అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం సెకండరీ గ్రేడ్ టీచర్లకు బదలీ లను మాన్యువల్ కౌన్సిలింగ్ కాకుండ వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించాలి అని నిర్ణయం వెలువడడంతో శనివారం కర్నూలు ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ మెమోరియల్ మునిపల్ హై స్కూల్ యందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు కర్నూలు జిల్లా విద్యాధికారి కార్యాలయంను ముట్టడి చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర నాయకులు ఆప్టా కాకి ప్రకాష్ రావు, అపస్ సత్యనారాయణ సంయుక్త ప్రకటన చేశారు.నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక కర్నూలు జిల్లా కన్వీనర్ సేవా లాల్ నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా యందు 8 సంవత్సరాల కాలం పూర్తి అయి కంపల్సరీ బదలీ కావలసిన 1500 మంది పైగా టీచర్లు మొత్తం 3500 పైగా ఖాళీలను ప్రాధాన్యత పరంగా వెబ్సైట్ యందు పొందుపరచాలి.ఈ ప్రాధాన్యత క్రమంలో పొరపాటు జరిగితే ఆ టీచర్ నష్టపోతారు అని చెప్పారు. పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు కృష్ణా రెడ్డి గారు సెకండరీ గ్రేడ్ టీచరులు అందరికీ జిల్లాపై పూర్తి అవగాహన ఉండటం సాధ్యం కాదు. కాబట్టి మాన్యువల్ కౌన్సిలింగ్ మంచిది అన్నారు. యు టీ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవి కుమార్ వెబ్ కౌన్సిలింగ్ అనేది సెకండరీ గ్రేడ్ టీచర్లకు ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు పూర్తిగా నష్టదాయకం అని రేపు జరగబోయే కర్నూలు జిల్లా విద్యాధికారి కార్యాలయం ముట్టడికి నంద్యాల మరియు కర్నూలు జిల్లా నుండి మహిళా ఉపాధ్యాయులు తరలి రావాలని, అధిక సంఖ్యలో హాజరు అయి వెబ్ కౌన్సిలింగ్ విధానంపై వ్యతిరేకతను ప్రభుత్వం నకు తెలియచేయాలి అన్నారు . ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు గోకారి ప్రభుత్వం బదలీ యందు తక్కువ సంఖ్యలో ఉండే స్కూల్ అసిస్టెంట్ ల వెబ్ కౌన్సిలింగ్ లో అనేక సాంకేతిక లోపాలు బయటికి వస్తున్నాయి. వాటినే సరిదిద్దలేక పోతున్నారు. అటువంటిది అధిక సంఖ్యలో ఉండే సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఎలా వెబ్ కౌన్సిలింగ్ చేస్తారు అని ప్రశ్నించారు. నిరసన కార్యక్రమం తర్వాత ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు జిల్లా విద్యాధికారికి సెకండరీ గ్రేడ్ టీచర్లకు వెబ్ కౌన్సిలింగ్ విధానంకు బదులుగా మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలి అని కోరుతూ,దాని కొరకు ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు కర్నూలు జిల్లా విద్యాధికారి కార్యాలయంను ముట్టడి చేస్తాం అని నోటీస్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో పి ఆర్ టి యు నాయకులు కృష్ణా రెడ్డి, ధనుంజయ, రామపక్కి రెడ్డి, చాంద్ బాషా, రవి ప్రకాష్, రామక్రిష్ణ యు టి ఎఫ్ నాయకులు రవి కుమార్, నవీన్ పాటిల్, హేమంత్ కుమార్ సురేష్ కుమార్ ఎస్ టి యు నుండి గోకారి, జనార్ధన్, మౌలాలి, అజమ్ భాషా అపస్ నుండి నాగిరెడ్డి, నాగస్వామి ఆప్టా నుండి మధుసూదన్ రెడ్డి, సేవా లాల్ నాయక్, రాజసాగర్ , రఫీ ఎస్ జి టి ఎఫ్ నుండి లక్ష్మయ్య, రాజ శేఖర్ వై ఎస్ ఆర్ టి ఎ నుండి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

### కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ :జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, జూన్ 7(శ్రీచక్ర): ప్రతి శనివారం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## ప్రభుత్వాల నిర్లక్ష్యానికి, ఉపాధ్యాయ సంఘాల స్వార్థానికి బలవుతున్న భాషా పండితులు.

ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి బలవంతపు బదిలీ గత 6 సంవత్సరాలలో 4 బదిలీలు బలవంతపు బదిలీతో సరిపెట్టకుండా విద్యా సంవత్సరం మధ్యలో వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో అదనంగా మరొక బదిలీ 2019 నవంబర్ నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భాషోపాధ్యాయుల(తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, తమిళం, కన్నడ, ఒరియా) ఉన్నతీకరణ జరుగగా నాటి ప్రభుత్వం 2017 లో ఇచ్చిన ఉ.నా.ఓ.నా 91ని పక్కనపెట్టి ఉ.నా.ఓ.నా 77 ని ప్రవేశపెట్టింది. ఈ నిబంధనతో నా.ఉ.ి. ఉపాధ్యాయులు ప్రమోషన్ పొందడంతో అర్హులైన భాషా పండితులు ప్రమోషన్ అవకాశాన్ని కోల్పోయారు. దీనితో భాషా పండితులకు ఉన్న ఒ.ఖ. క్యాడర్ లేకుండా పోయింది. అటు ఒ.ఖ. వ్యవస్థ లేక ఇటు ప్రమోషన్ రాక భాషా పండితులు ఏ ఉపాధ్యాయులో వారికే అర్థం కావడం లేదు. మిగులు భాషా పండితులందరినీ ఆ.ఇ.నా. పూల్ భాషా పండితులుగా పరిగణించి వర్క్ అగైనెస్ట్ జీతాలతో విధులు కేటాయిస్తున్నారు. ప్రతి ఉపాధ్యాయుడు కనీసం 8 సంవత్సరాలు ఒక పాఠశాలలో పనిచేసేందుకు అవకాశం ఉంటుంది. ఎనిమిది సంవత్సరాలు దాటిన తర్వాత ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా బదిలీ పొందాలి. కానీ ఆ.ఇ.నా. పూల్ భాషా పండితులు బదిలీలు జరిగిన ప్రతిసారి తమకు ఇష్టం లేకున్నా బలవంతపు బదిలీకి గురవుతున్నారు. గత ఆరు సంవత్సరాల లో నాలుగు బదిలీలు పొందవలసి వచ్చింది. ఈ బదిలీలతోపాటు అదనంగా విద్యా సంవత్సరం మధ్యలో కొన్ని పాఠశాలల్లో బోధన సిబ్బంది కొరత ఉండడంతో వేరే పాఠశాలలకు వర్క్ అడ్జస్ట్మెంట్ పేరుతో బదిలీ ఇస్తున్నారు. విద్యా సంవత్సరం మధ్యలో అదనపు బదిలీలు కూడా ఇస్తుండడంతో భాషా పండితుల పిల్లలు చదువుల పరంగా ఇబ్బంది పడాల్సి వస్తుంది. శారీరక వికలాంగత్వం ఉన్న ఉపాధ్యాయులు, అనారోగ్యంతో వైద్యం చేయించుకుంటున్న కుటుంబ సభ్యులు కలిగిన ఉపాధ్యాయులు, అవివాహితులైన మహిళా ఉపాధ్యాయులు, పదవీ విరమణకు దగ్గర్లో ఉన్న ఉపాధ్యాయులు ఈ బలవంతపు బదిలీలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమకు రావలసిన న్యాయమైన ప్రమోషన్ కొరకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేసు వేయగా 2024 డిసెంబర్ 20 వ తేదీన గౌరవ జస్టిస్ మన్మధ రావు గారి సింగిల్ బెంచ్ ధర్మాసనం భాషా పండితులకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగింది. 2019 నుండి భాషా పండితులకు ఇవ్వవలసిన అన్ని సౌకర్యాలు కల్పించి మూడు నెలల గడువులో ప్రమోషన్ ఇవ్వమని ప్రభుత్వాన్ని ఆదేశించడం జరిగింది. ఈ తీర్పును ప్రభుత్వ విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా ప్రస్తుతం ఖాళీలు లేవని, వేసవి సెలవులలో పదోన్నతులు ఇస్తామని చెప్పడం జరిగింది. ప్రభుత్వ విద్యాశాఖ ఉన్నతాధికారులను నమ్మి భాషా పండితులు మిన్నకుండిపోయారు. గౌరవ హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన మూడు నెలల గడువు కూడా ముగిసింది. హైకోర్టుకు వేసవి కాలపు సెలవులు ప్రారంభమయ్యే ముందు రోజు కొన్ని నా.ఉ.ి. ఉపాధ్యాయ సంఘాలు గౌరవ జస్టిస్ మన్మధ రావు గారి ధర్మాసనం ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కోర్టులో కేసు వేయడం జరిగింది. గౌరవ హైకోర్టు ఆ తీర్పు పైన స్టేటస్ కో ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా భాషా పండితులు తమ సమస్యను గౌరవ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లగా వారు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా తెలుగు భాషా దినోత్సవం రోజున జరిగిన బహిరంగ సభలో ఈ సమస్యను గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కూడా తప్పనిసరిగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆ హామీ ఇంతవరకు నెరవేరలేదు.ఇప్పుడు మరొకసారి బదిలీలు జరగడంతో ఇష్టం లేకున్నా బలవంతపు బదిలీకి ఒప్పుకోవాల్సి వస్తోంది. కాబట్టి ప్రభుత్వం భాషా పండితుల న్యాయబద్ధమైన కోరికను అర్థం చేసుకొని న్యాయం చేయాలని, వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని, శాశ్వత స్థానాలు కేటాయించాలని కోరుతున్నారు.

## భగవతుని కృపలేనివారికి సుఖ-శాంతులు లభింపవు

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

### డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే



దేవనకొండ, జూన్ 7(శ్రీచక్ర): జీవితం శాంతియుతంగా సాగాలంటే సద్గురువును ఆశ్రయించాలని, సద్గురువును ఆశ్రయిస్తే భగవత్కృప కలుగుతుందని, భగవతుని కృపలేనివారికి సుఖశాంతులు లభింపవని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత ఐదు రోజులగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోమాతకు పూజతో పాటు ఊరేగింపు చేసి, సామూహిక కుంకుమమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిరోజు ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యం.అరున్ కుమార్, ఎం.పీ.టీ.సీ సభ్యులు ఎన్.శ్రీనివాసులు, ఆలయ ధర్మ కర్త కొండగేరి శ్రీరాములు, గ్రామ పెద్ద బోయ చెన్నప్ప, దుమ్ము వెంకటేశ్, దుమ్ము హనుమంతు, వడ్డె పులికొండ, భజన మండలి అధ్యక్షులు బాపులదొడ్డి రామచంధ్ర, హార్మోనిస్ట్ కనుకు వెంకటరాముడు, తబలిస్ట్ కురువ మురళి, గాయకులు మాల రాజు ఆలయ మీడియా ఇంచార్జ్ ఉల్లిగడ్డల దివాకర్ ప్రభుత్వ ఉపాద్యాయులు డి. మధు, శ్రీ శివయోగి సిద్దరంగ లింగేశ్వర శివాచార్య స్వాముల వారి శిష్యులు జి. లక్ష్మన్న, బి. రంగస్వామి, ఉప్పర వీర సుంకన్న, మూలగేరి నరేంద్ర, తెలుగు మద్దిలేటి, పూజారి మాదన్న, మూలింటి మాదన్నతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమానికి సమన్వయకర్తగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ బూడిదిన్నె మధు వ్యవహరించారు. కార్యక్రమానంతరం భక్తాదులకు మహా ప్రసాద వితరణ చేశారు.



## మా వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉంది.

### గ్రామ సర్పంచ్ పట్టించుకున్న పాపాన పోలేదు.

### 15వ వార్డు ప్రజల ఆవేదన

వెల్దుర్తి జూన్ 07 (శ్రీ చక్ర) : మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణం నందు 15, 16 వార్డులలో తాగునీటి వసతులు లేక ఇబ్బందులు పడుతున్న వైనం శనివారం చోటుచేసుకుంది. గత రెండు సంవత్సరాల నుండి మా వార్డుకు తాగునీరు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని విలేకరులకు తెలిపారు. కనీసం స్నానాలు చేయడానికి కూడా చుక్కనీరు లేదని వాపోతున్నారు. మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పట్టించుకున్న పాపాన పోలేదని మహిళలు ముక్తకంఠంతో ఖండించారు. మా వార్డు సమస్య లు తీర్చితేనే ఇంటి పన్ను గాని నీటి పన్ను గానీ చెల్లిస్తామని లేకపోతే వసూలు చేయడానికి వచ్చిన వారిపై తిరగబాటు చేస్తామని హెచ్చరించారు.



# శీల గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు



కాజులూరు, జూన్ 7 (శ్రీచక్ర)"వికాసిత్ కృషి సంకల్ప్ అభియాన్" కార్యక్రమం లో భాగంగా కాజులూరు మండలం శీల గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చర్ రీసెర్చ్ ప్రధాన శాస్త్రవేత్త డా. ఎల్ కె.ప్రసాద్ విచ్చేసి వికసిత కృషి సంకల్ప అభియాన్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వివరించారు .ఆధునిక వ్యవసాయ పద్ధతులను శాస్త్రవేత్తలు నేరుగా రైతులకు తెలియజేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందని అన్నారు. తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు పొందేలా సాంకేతికతను జోడించి రైతులకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఈసంధర్బంగా కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను రైతులకు తెలియజేశారు. మట్టి పరీక్షలు పై అవగాహన ,సాగు నీరు విడుదల చేసిన వెంటనే తొలకరి పంటకు త్వరితగతిన సన్నద్ధం అయ్యేలా రైతులు ముందుకు రావాలని మండల వ్యవసాయ అధికారి వి. అశోక్ కోరారు. అలాగే బోర్ల కింద సాగు చేసే రైతులు పామ్ ఆయిల్ పంట సాగు చెయ్యాలని ఉద్యాన అధికారి ఎన్. సుజాత కోరారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కలవచర్ల కు చెందిన డా.బి నాగేశ్వరరెడ్డి,డా.రవీంద్ర , కోరమండల్ డ్రోన్ ప్రతినిధి పి.సత్యన్నారాయణ,ఆయిల్ ఫామ్ అసిస్టెంట్ మేనేజర్ వై.శ్రీను,ఆయిల్ ఫామ్ ఫీల్డ్ అసిస్టెంట్ వి.రాజమోహన్ సర్పంచ్ కొమలి వెంకట రమణ ,గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం రామకృష్ణ, ఓ దుర్గా ప్రసాద్, ఎం చంద్రశేఖర్,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.????

# పెదలంకలో పాముకాటుకు గురై ఉపాధి కార్మికుడు మృతి






కాజులూరు, జూన్ 7 (శ్రీచక్ర) కాజులూరు మండలం పెద లంక గ్రామంలో ఉపాధి కార్మికుడు పాలిక నాగేశ్వరావు (75) ఉపాధి హామీప థకం పని చేస్తూ విధినిర్వహణలో పాముకాటుకు గురై మృతి చెందాడు.ఈవేరకు శనివారం ఎపిఓ వెంకటలక్ష్మి తెలియజేశారు. గ్రామ రెవెన్యూ పరిధిలో బ్రహ్మపురి తూము నుండి మసకపల్లి తూము వరకు డిస్ట్రిబ్యూషన్ కెనాల్ పనులు సుమారు 26 మంది కార్మికులు పని చేస్తుండగా నాగేశ్వరరావుని త్రాచుపాము కాటేసింది. దీంతో గమనించిన స్థానికులు వెంటనే దగ్గరలో గల యానాం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు.అయితే అప్పటికే నాగేశ్వర రావు మరణించినట్లు వైద్యులు తెలిపారు.శనివారం ఉదయం తోటి కార్మికులుతో హుషారుగా వెళ్ళిన నాగేశ్వరరావు పాముకాటుకు గురై మృత్యువాతపడటం తోటి కార్మికులు జీర్ణించుకోలేక పోతున్నారు.మృతునికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు .సమాచారం తెలిసిన గొల్లపాలెం పోలీసులు యానాం చేరుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇదిలా ఉండగా గత సోమవారం ఉప్పుమిల్లిలో ఒక ఉపాధి కార్మికుడు మృతి చెందిన విషయం తెలిసిందే దీంతో కాజులూరు మండల పరిధిలో జూన్ నెలలో ఇద్దరు ఉపాధి కార్మికులు మృత్యువాత పడ్డారు.

# 9 వారాల పెండింగ్ బిల్లులు ఇవ్వాలి

–ఆత్మకూరు: 9 వారాల పెండింగ్ బిల్లులు ఇవ్వాలి, పని అడిగిన ప్రతి గ్రూపుకు పని కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని కురుకుంద గ్రామంలో ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి కూలీల సమస్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలో గ్రామీణ శ్రామికులు పనిచేసి 9 వారాలైన, నేటికీ బిల్లు రాకపోవడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిదర్శనం, కూలీలు బిల్లులు రాక, నిత్యవసరుకులు తెచ్చుకొని తిందాం అంటే డబ్బులు లేక సెంటు భూమిలేని పేదలు అర్ధాకలితో జీవనం సాగిస్తున్నారు. మండలంలో చెంచుగుడాల్లో ఉపాధి పని చేసిన బిల్లులు రాక బండమీద కారము స్టోర్ అన్నము తప్ప మిగతావి తెచ్చుకుని తిందామంటే డబ్బులు రాక చెంచు గిరిజనులు ఒక పూట తిని ఒక పూట తినక జీవనం సాగిస్తున్నారు, తక్షణమే జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెండింగ్ బిల్లులు వచ్చే విధంగా చేయడంలో వైఫల్యం చెందారన్నారు. కరివేన, వడ్ల రామాపురం గ్రామాల్లో ఉపాధి పని లేక రెండు వారాలు అవుతున్న ఉపాధి సిబ్బందికి, కూలీల గురించి పట్టించుకోవడం లేదు తక్షణమే ఎంపీడీవో కరివేన, వడ్ల రామాపురం గ్రామాల్లో పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి, లేదంటే కూలీలను సమకరించి ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేస్తాం అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు, వి.లింగస్వామి, దీనుడు, నరసయ్య, రమణ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు

# వైసీపీ రామచంద్రపురం మండల అధ్యక్షుడిగా 'వరప్రసాద్'





రామచంద్రపురం, జూన్ 7(శ్రీచక్ర)రామచంద్రపురం మండలవైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులుగా వెల్ల గ్రామానికి చెందిన సీనియర్నాయకుడు పోలినాటి వర ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో నూతనంగా ఎంపికైన వరప్రసాద్ మాట్లాడుతూ పార్టీ తనపైఉ ంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు పార్టీ మండల అధ్యక్షుడిగా తనను నియమించిన పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డికి ఈసంధర్బంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన ఎంపీ పిల్లి సుభాష్చంద్రబోస్, నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండలాద్యక్షులుగా ఎంపికైన వరప్రసాద్ ని ఎంపీ బోస్, కోఆర్డినేటర్ సూర్యప్రకాశ్, జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీలు నరాల రాజ్యలక్ష్మి, శాకా బాబీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అభినందించారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ సత్కారం.రామచంద్రపురం మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులుగా పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి పోలినాటి వరప్రసాద్ ని నియమించిన శుభ సందర్భంగా రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్,అభినందించారు.దీంతో ఆయన్ని ఈసంధర్బంగా శాలువా కప్పి ,పూలమాల వేసి సత్కరించారు.ఈకార్యక్రమంలో వైయస్సార్ సిపి శ్రేణులు శీలం గంగరాజు,వెన్నెంటి బాబు,కొయ్యా బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్కో ఇంజనీర్లతో ఎస్ఇ సమీక్ష సమావేశం.




రామచంద్రపురం, జూన్ 7 (శ్రీచక్ర)రామచంద్రపురం డివిజన్ ఆఫీసు నందు ఏపీ ట్రాన్స్కో ఇంజనీర్లతో అంబేద్కర్ కోనసీమ జిల్లా సర్కిల్ అమలాపురం సూపెరింటెండింగ్ ఇంజనీర్సిద్దెలరాజబాబుసమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ మేరకు శనివారం అయన పాడైన డబల్ సర్క్యూట్ 132 కె వి విద్యుత్ టవర్లను పరిశీలించడానికి రామచంద్రపురం విచ్చేశారు.132 కె వి రామచంద్రపురం విద్యుత్ ఉపకేంద్రం నుండి 132 కె వి ముమ్మిడివరం , కొత్తపేట ,రాజోలు ,అమలాపురం , విద్యుత్ ఉపకేంద్రం వరకు మొత్తం 30 పాడైన డబల్ సర్క్యూట్ విద్యుత్ టవర్లలో 25 కొత్త టవర్లను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. మిగిలిన 5 టవర్లను మార్పు నిమిత్తం , మార్పు సమయం లో విద్యుత్ అంతరాయాలు తగ్గించడానికి గల సాధ్య సాధ్యా లను డిస్కామ్ మరియు ఎపి ట్రాన్స్కో ఇంజినీర్లతో సమీక్ష సమావేశం రామచంద్రపురం డివిజన్ ఆఫీస్ నందు నిర్వహించారు. విద్యుత్ వినియోగదారులందరు కేంద్ర ప్రభుత్వం యొక్క పిఎం సూర్యఘర్ పథకం ను వినియోగించుకోవాలని ఆయన ఈసందర్భంగా సూచించారు. గృహ విద్యుత్ వినియోగదారులందరికి అధిక లోడ్ ను క్రమబద్దీకరించుట కొరకు ప్రవేశపెట్టిన స్వయం ప్రాతి పదికిన అధిక లోడ్ క్రమబద్దీకరణ పథకం ఈ నెల 30 వ తేదీన ముగియ చున్నందున గృహ విద్యుత్ వినియోగదారు లంద రు ఈ పథకాన్ని వినియోగించు కోవాలన్నారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె . మురళీమోహన్ తదితర విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

# వారంరోజులుగా అంధకారంలో కుయ్యేరు రజకవీధి వాసులు

**సమస్య పరిష్కారం కోసం సబ్ స్టేషన్ ముట్టడి వంటావార్పు అక్కడే హామీ ఇచ్చారు పనులు చేపట్టలేదు**










కాజులూరు, జూన్ 7 (శ్రీచక్ర) కుయ్యేరు గ్రామంలో గల రజక వీధి ప్రజలు ఇక్కడ గత వారం రోజులుగా కరెంటు లేకపోవడంతో అందగారంలో మగ్గుతూ కొట్టుమిట్టలాడుతున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు సమస్య పరిష్కరించకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో సుమారు 300 పైబడి ప్రజలు కుయ్యేరు ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి తమకు కరెంటు ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ముట్టడించారు. దీంతో రాత్రి అక్కడే వంటావార్పు చేసుకుని ఆందోళన కారులు తిన్నారు వివరాల్లోకి వెళ్తే రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం కుయ్యేరు గ్రామంలో రజక వీధిలో సంవత్సరాల తరబడి లోవోల్టేజ్ సమస్య ఉండటం ఆ వీధి ప్రజలకు శాపంగా మారింది ఇది కాస్తా మరింత ఎక్కువ అవ్వడంతో రెండు నెలల గా లోవోల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విషయం అధికారుల దృష్టికి వెళ్లడంతో అధికారులు ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేశారు. కాగా లోవోల్టేజ్ కారణంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ పాడై గత ఏడు రోజులుగా విద్యుత్ కొరతతో ప్రజలు సతమతమవు తున్నారు ఉక్కపోతతో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ గత రెండు నెల క్రితమే ట్రాన్స్ఫార్మర్ రావడం జరిగింది. కానీ వేయటానికి అయితే గ్రామంలో ఒక వ్యక్తి కారణంగా అలసత్వం జరుగుతూ అధికారులు తచ్చాడుతూ వస్తున్నారు .పైగా విద్యుత్తు అధికారుల విధులను స్థానిక రాజకీయాలు అడ్డుకుంటున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. కుయ్యేరు ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న సిమెంట్ పోల్ కి ట్రాన్స్ఫార్మర్ అమర్చబోతుంటే ఆస్తంభానికి ట్రాన్స్ఫార్మర్ వేయడానికి వీలు లేదంటూ గ్రామానికి చెందిన నందికొళ్ళ విగ్నేశ్వరుడు అనే వ్యక్తి అడ్డుకోవడంతో విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ వేసేందుకు వెనకడుగువేయడంతో సమస్య తీవ్రస్థాయికి చేరుకుని ఆఏరియా ప్రజలు అగ్రహ ఆవేశాలకు తావిచ్చింది. దీంతో శుక్రవారం రాత్రి వందలాది మంది విద్యుత్ సబ్స్టేషన్ వద్దకు వెళ్లి ముట్టడించి తమకు కరెంటు ఇవ్వకపోతే ఊరంతా మొత్తం తీసేయాలని అప్పుడైనా అధికారులు,నేతలు స్పందిస్తారని పట్టుపట్టారు. దీంతో విద్యుత్ అధికారులు నచ్చచెప్పన ఆందోళనకారులు పట్టు విడవలేదు. ఎట్టకేలకు సర్దుచెప్పి శనివారం ఉదయానికల్లా సమస్య పరిష్కారం చేస్తామని అదికారులు హామీ ఇవ్వడంతో శాంతించిన ప్రజలు ఆందోళన విరమించారు.దీంతో తాత్కాలికంగా రాత్రికి రాత్రి రజక వీధికి అదికారులు విద్యుత్ సరఫరా ఆగమేఘాల మీద వేరే ప్రయత్నాల ద్వారా కరెంట్ ఇచ్చారని ఆందోళనకారులు తెలియజేశారు. కానీ ఇచ్చిన హామీ గాలికి వదిలేసారు. అయితే శనివారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఒక ఆటో ద్వారా సామాన్లు తీసుకొచ్చారని వాటిని మళ్లీ యధా ప్రకారం తీసుకువెళ్ళిపోవడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.తెచ్చిన సామాన్లు తీసుకువెళ్లడంలో ఏదో రాజకీయ కుట్ర జరుగుతుందని రజక వీధి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న గ్రామంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిమ్మకునీరేస్తున్నట్టు ఉండటం ప్రశ్నార్ధకంగా ఉంది. ఇదిలా వుండగా రజక వీధికి విద్యుత్తు సరఫరా లేకపోవడంతో ఓ పక్క మండే ఎండలు వల్ల రాత్రి, పగలు కంటిమీద కునుకు కరువైందని ప్రజలు వారు వాపోతున్నారు. వారం రోజులుగా విద్యుత్తు లేక చిన్నపిల్లలు, వృద్ధులు విలవిలలాడుతున్నారంటూ గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ సమస్యపై మంత్రి సుభాష్ ను కలిసి మొరపెట్టుకున్నప్పటికీ ప్రయోజనం లేకపోయిందని అంటున్నారు. మంత్రి ఆదేశాల సైతం ఖాతరు చేయకపోతే ఇంకా సామాన్య ప్రజలమైన మా సమస్యలు ఎవరు పరిష్కరిస్తారని ప్రశ్నిస్తున్నారు.విద్యుత్ చార్జీలు వసూలు చేస్తున్నారే గాని తమకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడం లేదంటూ ఆగ్రహాఆవేశాలు వెల్లబుచ్చారు .విద్యుత్ అధికారుల తీరుపై తీవ్రంగా ధ్వజమెత్తారు. తమ సమస్యను పరిష్కరించే గ్రామ పెద్దలు ఎవరూ లేరంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల అప్పుడు మాత్రం ప్రజాప్రతినిధులకు తాము దేవుళ్ళాకనిపిస్తామని తర్వాత మేము దెయ్యాలుగా కనిపిస్తున్నామని విమర్శిస్తున్నారు.విద్యుత్ అధికారులు మంత్రి చెప్పినా వినకపోతే తమ సమస్యను ఇంకెవరు తీర్చేదంటూ వారంతా తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా తమ సమస్యని గ్రామ సమస్యగా చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని సంబంధ అధికారులు, ప్రజాప్రతిదులను రజక వీధి ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# సర్పంచ్ నాగిరెడ్డిని అభినందించిన జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల





కాజులూరు, జూన్ 7 (శ్రీచక్ర)డా: బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఇటీవల బీజేపీలో చేరిన ఆసన్ బాధ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావును సభకు పరిచయం చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు శనివారం ఆయన అధ్యక్షతన వికసిత భారతదేశపు అమృతకాలం సేవ,సుపరిపాలన, పేదల సంక్షేమానికి "11 సంవత్సరములు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్రములు సుపరిపాలన గురించి ప్రసంగించారు.ఈ కార్యమానికి రామచంద్రపురం నియోజక వర్గ బిజెపి నాయకులతో కలిసి బిజెపిలో ఇటివల క్రొత్తగా చేరిన రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పాల్గొన్నారు.బిజెపిలో చేరిన 38 రోజులలోనే అనేక కార్యక్రమాలు చేపట్టిన సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావును కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ సభకు పరిచయం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు.రామచంద్రపురం మండల బీజేపీ అధ్యక్షులు ఆకేటి కృష్ణ, రామచంద్రపురం రూరల్ ఓబీసీ మోర్చా అద్యక్షులు ఇందనపు సత్యనారా యణ, గంగవరం మండల బీజేపీ అధ్యక్షులు కె.చందు,బీజేపీ నాయకులు సలాది వీరబాబు, అవసరాల నారాయణ మూర్తి,దునే శ్రీను సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు తదితరులు కోడూరి లక్ష్మీనారా యణని ఈసంధర్బంగా సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# ఇంటర్ బెటర్మెంట్ ఫలితాల్లో మోడరన్ సంచలన విజయభేరి

రామచంద్రపురం, జూన్ 7(శ్రీచక్ర)శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ బెటర్మెంట్ ఫలితాలలో రామచంద్రపురం మోడరన్ జి ఆర్ సి జూనియర్ కాలేజీ విద్యార్థులు రాష్ట్రస్థాయి అత్యుత్తమ ఫలితాలతో రికార్డు స్థాయి ఫలితాలు సాధించినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎంపీసీ గ్రూపు నందు 470 మార్కులకు గాను పి. వి. వి. ఎస్. ఎస్. ఎస్. సంజన 466, జి. పూజిత -465,సి. హెచ్. భవ్య శ్రీ -465,ఎ. మనోజ్ -465,ఎం. మౌనిక -465,ఎ. తరుణ్ -465,కె. జిష్ణు -464,బి. సంధ్య -464,టి. రమ్యశ్రీ -464,ఎన్. తనూజ -464,బి. సాయి శ్రీకర్ -464,ఆకుల సాయి సుజి -463,కె.హారిక-463,డి. జయ చంద్రిక -463,జి. ఫణి శ్రీ -463,బి. శశిరేఖ-463,డి.భావన-463,ఎన్.కౌశిక్-462,పి.రఘ్నాస్సి-461,జె. ముకుంద ప్రియ-461,ఆర్. సత్యశ్రీ -461,వి. నిహాల్ -461,జి. గౌతమి -461,సి. హెచ్. శ్రీరామ్ -460,ఎం. శ్రీ వైష్ణవి -460 మార్కులతో 25 మంది 460 పైబడి మార్కులు సాధించినట్లు తెలిపారు.అదే విధంగా బైపీసీ నందు 440మార్కులకు గాను కే గీత శ్రీ 434, ఎ. ప్రసన్న 433, ఆశీరా రావు 432,పి. వైష్ణవి-430 మార్కులు సాధించినట్లు తెలిపారు.సీఈసీ గ్రూపులో 500 మార్కులకు గాను ఎం కామేశ్వరి 488, టి. భువనేశ్వరి 485, మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు, ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ జూనియర్ కాలేజీ స్టాఫ్ అభినందించారు.



# స్పోర్ట్స్ న్యూస్

## బెంగళూరు తొక్కిసలాట.. విరాట్ కోహ్లీపై పోలీసులకు ఫిర్యాదు

ఆర్‌సీబీ విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా బెంగళూరులో బుధవారం జరిగిన తొక్కిసలాట ఘటనతో స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ చిక్కుల్లో పడ్డారు.




ఈ ఘటనకు బాధ్యుడిని చేస్తూ కోహ్లీపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదులు వస్తున్నాయి. శివమొగ్గ జిల్లాకు చెందిన హెచ్‌ఎమ్ వెంకటేశ్ అనే వ్యక్తి కబ్బన్ పోలీసు స్టేషన్ లో కోహ్లీపై ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఇప్పటికే రిజిస్టరైన కేసులో భాగంగా ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు.ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ జట్టు విజయం సాధించిన విషయం తెలిసిందే. దాదాపు 18 ఏండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ కప్పును ముద్దాడింది. ఈ సందర్భంగా బుధవారం బెంగళూరులో ఆర్‌సీబీ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 47 మందికిపైగా గాయపడ్డారు.ఇప్పటికే ఈ ఘటనపై ఆర్‌సీబీ, కర్ణాకట క్రికెట్ సంఘం, ఈవెంట్ మేనేజర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఘటన నేపథ్యంలో ఆర్‌సీబీ జట్టు స్టార్ ఆటగాడైన విరాట్ కోహ్లీ పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తొక్కిసలాటకు భాధ్యుడిగా కోహ్లీని అరెస్ట్ చేయాలని సోషల్ మీడియాలో నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. నెటిజన్లు విపరీతంగా ట్రెండ్ చేస్తున్నారు.పుష్ప-2 స్క్రీనింగ్ సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. థియేటర్‌కు టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ రావడంతోనే తొక్కిసలాట జరిగిందని, పోలీసులు వద్దని వారించినా ఆయన కారులో పరేడ్ నిర్వహించారని ఆరోపిస్తూ ఆ హీరోను అరెస్ట్ చేశారు. ఇప్పుడు కోహ్లీని చూడటానికే లక్షలాది మంది చిన్నస్వామి స్టేడియానికి వచ్చారని, ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగి 11 మంది మృతి చెందారని అల్లు అర్జున్ అభిమానులు అంటున్నారు. మరి, తమ హీరోను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేసినట్టే, ఇప్పుడు కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కోహ్లీని కూడా అరెస్ట్ చేస్తుందా..? అని కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. ఈ క్రమంలో ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.

## బెంగళూరు తొక్కిసలాట.. కేఎస్‌సీఏ సెక్రటరీ, ట్రెజరర్ రాజీనామా

విజయోత్సవ వేడుక సందర్భంగా బుధవారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 47 మందికిపైగా గాయాలపాలయ్యారు.




ఈ ఘటనకు సంబంధించి కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం పై పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. కేఎస్‌సీఏ సెక్రటరీ, ట్రెజరర్ తమ పదవులకు రాజీనామా చేశారు.క్రికెట్ సంఘం కార్యదర్శి ఏ శంకర్, ట్రెజరర్ ఇ.జైరాం రాజీనామా సమర్పించారు. శుక్రవారం రాత్రి కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడికి తమ రాజీనామా పత్రాలకు పంపినట్లు వారు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 'గత రెండు రోజులుగా జరిగిన ఊహించని, దురదృష్టకర సంఘటనల కారణంగా మా పాత్ర చాలా పరిమితం అయినప్పటికీ.. నైతిక బాధ్యతగా రాజీనామా చేశాం. నిన్న కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడికి రాజీనామా లేఖ పంపాము' అని వారు ఓ ప్రకటనలో వెల్లడించారు.ఇప్పటికే ఈ ఘటనపై ఆర్‌సీబీ, కర్ణాకట క్రికెట్ అసోసియేషన్ ఈవెంట్ మేనేజర్లపై కబ్బన్ పార్క్ పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తొక్కిసలాట ఘటనలో తమపై నమోదైన కేసును రద్దు చేయాలని కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంస్థ (కేఎస్‌సీఏ) ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. సంస్థ అధ్యక్షుడు రఘురామ్ భట్, కార్యదర్శి ఎ శంకర్, కోశాధికారి ఇ.ఎస్. జైరాం నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను రద్దు చేయాలని అర్జీలో కోరారు. దీనిపై నిన్న మధ్యాహ్నం విచారణ జరిపిన హైకోర్టు.. వారిపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని పోలీసులు, ప్రభుత్వానికి సూచించింది. అనంతరం తదుపరి విచారణను న్యాయస్థానం ఈనెల 13వ తేదీకి వాయిదా వేసింది. విచారణకు సహకరించాలని, న్యాయస్థానం పరిధి దాటి ఎక్కడకు వెళ్లాలన్నా ముందస్తు అనుమతి తీసుకోవాలని అర్జీదారులకు న్యాయస్థానం సూచించింది.

## టీమిండియాకు సవాల్ వంటిదే?.

క్రీడా విభాగం: ఇంగ్లండ్ గడ్డపై భారత్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను ఆడనున్న సంగతి తెలిసిందే. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ఇరు జట్ల మధ్య సుదీర్ఘ సిరీస్ జరుగనుంది. ఇరు జట్లకు ఇది చాలా కీలకమైన సిరీస్ అని చెప్పొచ్చు. జూన్ 20 నుంచి లీడ్స్‌లో జరిగే టెస్టుతో సిరీస్‌కు తెరలేస్తోంది. ఇంగ్లండ్ వంటి బలమైన జట్టుతో జరుగనున్న సిరీస్ టీమిండియాకు సవాల్‌గా మారింది. ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌లపై భారత బ్యాటర్లు ఎలా రాణిస్తారనే దానిపైనే జట్టు గెలుపోటములు ఆధారపడి ఉంటాయి.ఈ సిరీస్‌లో టీమిండియా స్టార్ ఆటగాళ్లు లేకుండానే బరిలోకి దిగనుంది. రవిచంద్రన్ అశ్విన్, విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, మహ్మద్ షమి వంటి సీనియర్ క్రికెటర్లు సిరీస్‌లో ఆడడం లేదు. అశ్విన్ ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు టెస్టు ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేశారు. షమి ఫామ్‌లో లేకపోవడంతో సిరీస్‌కు ఎంపిక కాలేదు. ఇలా కీలక ఆటగాళ్లు దూరం కావడంతో టీమిండియా బలహీనంగా మారింది. ముఖ్యంగా విరాట్ లేని లోటును భర్తీ చేయడం




భారత్‌కు చాలా కష్టంతో కూడుకున్న అంశంగా చెప్పాలి.భారత క్రికెట్‌పై తనదైన ముద్ర వేసిన విరాట్ అనూహ్యంగా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తాడు. అతని లేని లోటు జట్టుపై స్పష్టంగా కనిపిస్తుందనే చెప్పాలి. ఎలాంటి బౌలర్‌నైనా సమర్థంగా ఎదుర్కొనే సత్తా కోహ్లికి ఉంది. అతను లేకుండా ఇంగ్లండ్ వంటి బలమైన జట్టును ఎదుర్కొవడం టీమిండియాకు సవాల్ వంటిదేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక రోహిత్ శర్మ కూడా అందుబాటులో లేకుండా పోవడం మరింత ఆందోళన కలిగించే అంశం. ఫార్మాట్ ఏదైనా తన మార్క్ బ్యాటింగ్‌తో చెలరేగిపోవడం రోహిత్‌కు వెన్నతో పెట్టిన విద్య.ఆడింది కొన్ని టెస్టులే అయినా రోహిత్ జట్టుపై తనదైన ముద్ర వేశాడు. అతని సేవలు అందుబాటులో లేక పోవడం భారత్‌కు అతి పెద్ద లోటుగా చెప్పక తప్పదు. అశ్విన్ కూడా రిటైర్మెంట్ ప్రకటించడం జట్టును మరింత కలవరానికి గురి చేసే అంశమని చెప్పాలి. భారత క్రికెట్‌పై అశ్విన్ చెరగని ముద్ర వేశాడు. ముఖ్యంగా టెస్టుల్లో అశ్విన్‌కు కళ్లు చెదిరే రికార్డు ఉంది. పలు మ్యాచుల్లో జట్టుకు ఒంటిచేత్తో విజయం సాధించి పెట్టిన ఘనత అశ్విన్‌కు ఉన్న సంగతి తెలిసిందే. అతనిలాంటి స్పిన్నర్ దొరకడం చాలా కష్టంతో కూడుకున్న అంశమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. షమి వంటి స్టార్ బౌలర్ సేవలు కూడా జట్టుకు ఉండడం లేదు. ఇలా కీలక ఆటగాళ్లు లేకుండానే టీమిండియా టెస్టు సిరీస్ బరిలోకి దిగుతోంది.మరోవైపు రోహిత్ శర్మ స్థానంలో టీమిండియా టెస్టు కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్‌కు ఈ సిరీస్ పరీక్షగా మారింది. కీలక ఆటగాళ్లు లేకుండా బరిలోకి దిగుతుండడం, ప్రత్యర్థి చాలా బలమైంది కావడం వంటి కారణాలతో గిల్‌కు సిరీస్ ప్రతిష్ఠాత్మకంగా తయారైంది. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అతనిపై నెలకొంది. ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలించే ఇంగ్లండ్ పిచ్‌లపై జట్టును ముందుండి నడిపించాల్సిన పరిస్థితి గిల్‌కు ఏర్పడింది.గిల్‌కు కెప్టెన్‌గా ఇదే తొలి టెస్టు సిరీస్ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అతను జట్టును ఎలా నడిపిస్తాడనేది అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. ప్రస్తుతం జట్టులో కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజాలు మాత్రమే అనుభవజ్ఞులుగా ఉన్నారు. మిగతా క్రికెటర్లకు టెస్టుల్లో పెద్దగా అనుభవం లేదు. ఇలాంటి స్థితిలో జట్టును విజయపథంలో నడిపించడం గిల్‌కు శక్తికి మించిన పనిగానే విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

## అనధికార టెస్టులో కేఎల్ రాహుల్ సెంచరీ




నార్తాంప్టన్: ఇంగ్లండ్ లయన్స్‌తో ప్రారంభమైన రెండో అనధికార టెస్టులో.. ఇండియా ఏ బ్యాటర్ కేఎల్ రాహుల్ సెంచరీ నమోదు చేశాడు. ఓపెనర్‌గా వచ్చిన రాహుల్ 151 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. అతను 168 బంతుల్లో 116 రన్స్ చేసి నిష్క్రమించాడు. అనధికార టెస్టు తొలి మ్యాచ్‌కు దూరమైన రాహుల్.. రెండో మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చేశాడు. అయితే వచ్చీరాగానే అతను సెంచరీతో కదంతొక్కడం విశేషం. ఆరంభంలో ఇండియన్ జట్టు రెండు వికెట్లను కోల్పోయింది. జైస్వాల్ 27 రన్స్ చేసి నిష్క్రమించాడు. అభిమన్యు ఈశ్వరన్ 11 రన్స్ చేసి ఔటయ్యాడు. అయితే మూడో వికెట్‌కు కరుణ్ నాయర్‌తో కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆ ఇద్దరి మధ్య మూడో వికెట్ 86 పరుగుల భాగస్వామ్యం ఏర్పడింది. తొలి అనధికార టెస్టులో అద్భుతమైన రీతిలో డబుల్ సెంచరీ చేసిన కరుణ్ నాయర్.. రెండో మ్యాచ్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 71 బంతుల్లో 40 రన్స్ చేసి ఔటయ్యాడు.రెండో టెస్టు తొలి రోజు ఆటకు వర్షం అంతరాయం ఏర్పడింది. వాన వల్ల కొన్ని ఓవర్లు వేయలేదు. అయినా 83 ఓవర్ల ఆట ముగిసే వరకు ఇండియా ఏడు వికెట్ల నష్టానికి 319 రన్స్ చేసింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బాధ్యతాయుతంగా రాహుల్ ఆడాడు. అతని ఇన్నింగ్స్‌లో 14 ఫోర్లు, ఓ సిక్సర్ ఉన్నాయి. ఇంగ్లండ్ సీనియర్ జట్టుతో జరగబోయే టెస్టు సిరీస్‌లో రాహుల్ కీలక ప్లేయర్‌గా మారనున్నాడు. సీనియర్లు రోహిత్ శర్మ, కోహ్లీ రిటైర్మెంట్ ఇవ్వడంతో వారి స్థానాన్ని భర్తీ చేసే బాధ్యత రాహుల్‌పైనే ఉన్నది. భారత బ్యాటర్లలో జురెల్ 52 రన్స్ చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్ మూడు, హిల్ రెండు వికెట్లు తీసుకున్నారు.

## ఫస్ట్ టీ20లో విండీస్‌పై నెగ్గిన ఇంగ్లండ్



చెస్టర్ లీ స్ట్రీట్: వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ2లో.. 21 రన్స్ తేడాతో ఇంగ్లండ్ విజయం సాధించింది. మూడు వన్డేల్లో క్లీన్ స్వీప్ చేసిన ఇంగ్లండ్.. ఫస్ట్ టీ20లోనూ ఇరగదీసింది. టీ20ల్లో టఫ్ ఫైట్ ఇస్తుందని అనుకున్నా.. విండీస్ ఆటగాళ్లు ఆశించినట్లు రాణించలేకపోయారు. టీ20 మేటి బౌలర్ అకీల్ హుస్సేన్ లేకుండానే ఆ జట్టు బరిలోకి దిగింది. వీసా లేకపోవడంతో అతను బ్రిటన్ రాలేకపోయాడు. ఇంగ్లండ్ విక్టరీలో స్పిన్నర్ లియామ్ డాసన్ కీలక పాత్ర పోషించాడు. మూడేళ్ల తర్వాత జట్టులో చేరిన అతను ఈ మ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీసుకున్నాడు.ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 188 రన్స్ చేసింది. బ్యాటర్ జోస్ బట్లర్ 96 రన్స్ చేసి తృటిలో సెంచరీ మిస్సయ్యాడు. అతని ఇన్నింగ్స్‌లో ఆరు బౌండరీలు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. 189 రన్స్ టార్గెట్‌తో చేజింగ్‌కు దిగిన విండీస్ కేవలం 167 రన్స్ మాత్రమే చేయగలిగింది. విండీస్‌లోని టాప్ ఆరుగురు బ్యాటర్లలో ఇంగ్లండ్ బౌలర్ డాసన్ నాలుగు వికెట్లు తీశాడు. అతనికి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

## రోహిత్‌కి షాకివ్వనున్న అయ్యర్.. కెప్టెన్ పోస్ట్‌కి ఎసరు..

టీ-20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత పొట్టి ఫార్మాట్‌కి.. రీసెంట్‌గా టెస్ట్ క్రికెట్‌కి రోహిత్ శర్మ రిటైర్‌మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్‌తో జరిగే సిరీస్‌కి ముందు రోహిత్ ఈ నిర్ణయం తీసుకోవడంతో క్రికెట్ అభిమానులు నిరాశకు ఎదురైంది. అయితే ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ కోసం రోహిత్ స్థానంలో కెప్టెన్సీ బాధ్యతలను శుభ్‌మాన్ గిల్‌కు అప్పగించారు. ఇప్పటికే టి-20ల్లో కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ వ్యవహరిస్తున్నాడు. అయితే ఇప్పుడు రోహిత్ వన్డే కెప్టెన్సీ పోస్ట్‌కు శ్రేయస్ అయ్యర్ ఎసరు పెట్టినట్లు తెలుస్తోంది.ఈ ఏడాది ఐపిఎల్‌లో శ్రేయస్ అయ్యర్ పంజాబ్ కింగ్స్ అందరి దృష్టిని ఆకట్టుకున్నాడు. సుమార్ 10 సంవత్సరాల తర్వాత పంజాబ్‌ను ఫైనల్స్‌కి తీసుకువెళ్లాడు. ఫైనల్స్‌లో ఓటమిపాలైనప్పటికీ.. శ్రేయస్ కెప్టెన్సీకి మాత్రం మంచి మార్కులే పడ్డాయి. అయితే అంతర్జాతీయ క్రికెట్ విషయానికొస్తే.. గతకొంతకాలంగా శ్రేయస్ వన్డే క్రికెట్‌కే పరిమియతమయ్యాడు. ఈ క్రమంలో వన్డే జట్టుకు కెప్టెన్సీ బాధ్యతలను అతనికి అప్పగిస్తారని ఓ ఆంగ్ల పత్రిక కథనం ద్వారా తెలుస్తోంది. మూడు ఫార్మాట్‌లలో వేర్వేరు కెప్టెన్లను నియమించాలని బిసిసిఐ యోచిస్తున్నట్లు ఓ బిసిసిఐ అధికారి ఆ ఆంగ్ల పత్రికతో పేర్కొన్నారు. దీంతో వన్డేలకు కెప్టెన్‌గా ఉన్న రోహిత్ శర్మ(ఖీనీష్లతిబి హ్లజీతీఏజీ) రిటైర్‌మెంట్



# అరికాళ్ళలో మంటగా అనిపిస్తుందా.. ఈ విషయాలు తెలుసుకోండి..



పాదాల అరికాళ్ళలో మంట అనేది ఒక సాధారణ సమస్య. ఇది చాలా మందిని ప్రభావితం చేస్తుంది. ఈ సమస్య ఒక పాదంలో లేదా రెండింటిలోనూ అనిపించవచ్చు. కొన్నిసార్లు ఈ సమస్య దానంతట అదే తగ్గిపోతుంది. కానీ కొన్నిసార్లు ఈ సమస్య పెరుగుతుంది. ఈ సమస్య ఎక్కువ కాలం కొనసాగితే అది తీవ్రమైన వ్యాధికి సంకేతం కావచ్చు. చాలా సార్లు ప్రజలు పాదాలలో మంటను వేడితో ముడిపెట్టి నిర్లక్ష్యంగా ఉంటారు. కానీ, పాదాలలో మంట ఎందుకు వస్తుందో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. తద్వారా దానిని సులభంగా వదిలించుకోవచ్చు.ఈ సమస్యకు మధుమేహం ప్రధాన కారణం కావచ్చు. కొన్నిసార్లు శరీరంలో విటమిన్ బి12 లేకపోవడం, అధిక ఆల్కహాల్ తీసుకోవడం, థైరాయిడ్ సమస్య, కీమోథెరపీ కూడా దీనికి కారణం కావచ్చు. నరాలు బలహీనంగా ఉన్నప్పుడు, అరికాళ్ళలో మంట, తిమ్మిరి, జలదరింపు అనుభూతి కలుగుతుంది. పాదాలలో మంటకు మరొక సాధారణ కారణం అథ్లెట్స్ ఫుట్ అని పిలువబడే ఫంగల్ ఇన్ఫెక్షన్. పాదాలు అధికంగా చెమట పట్టినప్పుడు, శుభ్రతను జాగ్రత్తగా తీసుకోనప్పుడు ఇది సంభవిస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ మురికి లేదా తడిగా ఉన్న సాక్స్, మూసి ఉన్న బూట్లు, స్విమ్మింగ్ పూల్స్ లేదా బాత్రూమ్ వంటి బహిరంగ ప్రదేశాల నుండి వ్యాపిస్తుంది. ఇది దురద, మంట, ఎర్రటి దద్దుర్లు, కొన్నిసార్లు చర్మంలో దుర్వాసనకు కారణమవుతుంది. శుభ్రత లేకపోవడం వల్ల పాదాలలో మంట కూడా వస్తుంది.మీ శరీరంలో రక్త ప్రసరణ సరిగ్గా లేకపోతే, పాదాలలో మంట అనుభూతి కలుగుతుంది. ఇది ముఖ్యంగా గుండె సమస్యలు ఉన్నవారిలో లేదా ఎక్కువసేపు కూర్చునే లేదా నిలబడేవారిలో కనిపిస్తుంది. రక్త ప్రసరణ సరిగా లేకపోవడం వల్ల, పాదాల కణాలకు తగినంత ఆక్సిజన్ అందదు. దీనివల్ల మంట, అలసట వస్తుంది. కొన్ని లోషన్లు, సబ్బులు లేదా రసాయనాలు కూడా చర్మం చికాకుతో పాటు ఎరుపు, వాపు లేదా బొబ్బలు సంభవించవచ్చు.జీవనశైలి:పాదాలలో మంటను నివారించడానికి, ముందుగా జీవనశైలి, ఆహారాన్ని మెరుగుపరచుకోవడం అవసరం. మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే, రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోండి. సిరల్లో రక్త ప్రవాహం బాగా ఉండేలా విటమిన్ బి12 పుష్కలంగా ఉండేలా చూడండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. ముఖ్యంగా బూట్లు, సాక్స్‌ల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించండి. తేలికైన, కాటన్ సాక్స్ ధరించండి. పాదాలను ఎక్కువసేపు తడిగా ఉంచవద్దు.ఇంటి నివారణలు :పాదాలలో మంటను తగ్గించడానికి మీరు కొన్ని ఇంటి నివారణలను కూడా తీసుకోవచ్చు. గోరువెచ్చని నీటిలో రాతి ఉప్పుని కలిపి పాదాలను నానబెట్టడం, కలబంద జెల్ రాయడం, కొబ్బరి నూనె లేదా ఆవ నూనెతో తేలికపాటి మసాజ్ చేయడం వంటివి చేయవచ్చు. దీనితో పాటు, ఆపిల్ సైడర్ వెనిగర్, పసుపు కూడా సిరల వాపును తగ్గించడంలో సహాయపడతాయి. చల్లటి నీటిలో పాదాలను ముంచడం కూడా తక్షణ ఉపశమనం ఇస్తుంది, కానీ సమస్య పునరావృతమైతే వైద్యుడిని సంప్రదించడం అవసరం. పాదాలలో మంట కొనసాగితే, నడవడానికి ఇబ్బంది కలిగిస్తుంటే లేదా మంటతో పాటు వాపు, గాయాలు ఉంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

# వ్యాధులు సంక్రమించే కాలం.. జర జాగ్రత్త



ముందు జాగ్రత్త అవసరంవర్షా కాలంలో పరిసరాల అపరిశుభ్రత కాస్త ఎక్కువగానే కనిపిస్తుంది. దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాక శుభ్రమైన నీటిని, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకోవడం వంటి ముందు జాగ్రత్త చర్యలతో వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చు. వర్షాకాలంలో ప్రధానంగా కలుషిత నీటిని తాగడం వల్ల, పారిశుధ్య సమస్యలతో ఈగలు, దోమలు వృద్ధి చెంది వ్యాధులు వచ్చేందుకు కారణమవుతాయి. ఈ సీజన్‌లో మలేరియా, డెంగీ, టైఫాయిడ్, డయేరియా, హెపటైటిస్ ఏ, ఈ వంటి వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. (హైదరాబాద్)టైఫాయిడ్సాల్మోనెల్లా అనే జాతి బ్యాక్టీరియా ద్వారా టైఫాయిడ్ జ్వరం వ్యాపిచెందుతుంది. తీవ్రమైన జ్వరం, కడుపులో నొప్పి, వాంతులు, టైఫాయిడ్ ప్రాథమిక లక్షణాలు. తరచూ చేతులను శుభ్రంగా కడుక్కునే వారికి బ్యాక్టీరియా ప్రబలే ప్రమాదం చాలా తక్కువ. కలుషిత నీటిని సేవిస్తే టైఫాయిడ్ వచ్చే అవకాశం ఉంది. వర్షాకాలంలో నీటిని వేడి చేసి చల్లార్చిన అనంతరం తాగితే మంచిది. బాగా ఉడికిన పదార్థాలను తినాలి. అపరిశుభ్రమైన పచ్చి కూరగాయలను, పండ్లను తినడం మంచిది కాదు.వాంతులు, విరోచనల ద్వారా శరీరంలోని నీరు బయటకు వెళ్లిపోవడాన్ని డయేరియా అంటారు. ఆహారనాళంలో ఈకోలి బ్యాక్టిరియా చేరడంతో ఇన్ఫెక్షన్‌తో డయేరియా వస్తుంది. అపరిశుభ్రమైన నీరు, సరిగ్గా ఉడకని ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా వచ్చే అవకాశం ఉంది. కడుపు నొప్పితో పాటు నీళ్ల విరేచనాలు, వాంతులు, జ్వరం ఈ వ్యాధి లక్షణాలు. ఎంటమిబా ఇస్టోలిటికా అనే సూక్ష్మ పరాన్న జీవి వల్ల పేగు వ్యాధి సంక్రమిస్తుంది. విరోచనాలవడం, కడుపులో వికారంగా ఉండడం, బరువు తగ్గడం వంటివి దీని లక్షణాలు. అపరిశుభ్ర ఆహార పదార్థాలు, నీటిని తీసుకోవడం ద్వారా వ్యాధి సోకే అవకాశాలున్నాయి. క్లోరిన్ నీళ్లతో అమీబాసి?స్టలు అంతరించవు. ఉప్పు నీటిని వియోగించడం మంచిది.మలేరియా వర్షాకాలంలో దోమల వల్ల వ్యాపించే వ్యాధుల్లో ప్రధానమైనది మలేరియా. నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో ఆడ ఎనాఫిలస్ దోమలు బాగా వృద్ధి చెంది అవి కుట్టినప్పుడు మలేరియా వ్యాధి సంక్రమిస్తుంది. దోమలను నియంత్రిస్తే ఈ వ్యాధిని నియంత్రించవచ్చు. ఇళ్లలో దోమ తెరలు, మస్కిటో కాయిల్స్ ఉపయోగించాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.డెంగీ ప్రాణాల మీదకు వచ్చే దాక డెంగీ జ్వరం తెలియదు. ఇది టైగర్ దోమకాటుతో సంక్రమిస్తుంది. తీవ్రమైన జ్వరం, ఒంటిపై దద్దులు, ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గిపోవడం వంటి లక్షణాలు వస్తే డెంగీ వ్యాధిగా నిర్ధారణ చేసుకోవాలి. దోమలను నియంత్రిస్తే ఈ వ్యాధిని కూడా అరికట్టవచ్చు. దోమలు వ్యాప్తి చెందకుండా ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్త, మురుగునీరు ఉండకుండా జాగ్రత్త వహించాలి.కలరా లైబ్రియోకలరే అనే బ్యాక్టీరియా ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఈ బ్యాక్టీరియా ఉన్న ఆహార పదార్థాలను తిన్నా, నీటిని తాగినా, వ్యాధి సోకిన వ్యక్తుల మల పదార్థాల ద్వారా బ్యాక్టీరియా విస్తరించినా ఈ వ్యాధి వస్తుంది. చేపలు, రొయ్యలు, సీ ఫుడ్స్ తీసుకున్న వారిలో కూడా ఈ వ్యాధిసోకే అవకాశాలు ఉన్నాయి. వాంతులు, విరోచనలు, జ్వరం, నీరసం వంటివి ఈ వ్యాధి లక్షణాలు. పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకుంటే ఈ వ్యాధిని నియంత్రించవచ్చు.వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలుతాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలి. పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చెత్తలేకుండా జాగ్రత్త వహించాలి. కాచి చల్లార్చిన వాడబోసిన నీటిని తాగాలి. దోమలు దరిచేరకుండా పరిశుభ్రతను పాటించాలి. ఇండ్లల్లో నీటిని ఎక్కువ రోజులు నిలువ ఉంచుకోకూడదు. దోమలు వ్యాపించకుండా డీడీటీ పౌడర్‌ను వాడాలి. చేతులను శుభ్రం చేసిన అనంతరమే ఆహారాన్ని భుజించాలి. కొబ్బరి బొండాలు, టైర్లు, ట్యూబ్‌లు ఇంటి పరసర ప్రాంతాల్ల నిలువ ఉండకుండా జాగ్రత్తలు వహించాలి



# ఉదయం ఖాళీ కడుపుతో 2 అంజీర పండ్లు తింటే.. 5 అద్భుతమైన ప్రయోజనాలు..



అంజీర పండులో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీనికి ఆయుర్వేదంలో ప్రత్యేక స్థానం ఉంది. ఉదయం ఖాళీ కడుపుతో రెండు అంజీర్ పండ్లు తింటే మీ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పండులో ఆరోగ్య సమస్యలను తొలగించడంలో సహాయపడే అనేక లక్షణాలు ఉన్నాయని చెబుతున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో రెండు అంజీర పండ్లను తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..జీర్ణవ్యవస్థను బలపరుస్తుందిఅంజీర పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. ప్రేగులను శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో అంజీర్ పండ్లను తినడం వల్ల శరీరం నుండి విష పదార్థాలు కూడా తొలగిపోతాయి. ఇది కడుపును ఆరోగ్యంగా ఉంచుతుంది.బరువు నియంత్రణ అంజీర పండ్లలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. బరువు తగ్గాలని అనుకునే వారికి ఈ పండు సహాయపడుతుంది.గుండె ఆరోగ్యం అంజీర పండ్లలో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.డయాబెటిస్ నియంత్రణ అంజీర పండ్లలో సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో అంజీర పండ్లను క్రమం తప్పకుండా తింటే డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది.చర్మం, జుట్టుకు ప్రయోజనకరంఅంజీర పండ్లలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుస్తాయి. ఇది జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. కొత్త జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.


# మీకు పైల్స్ ఉంటే.. పొరపాటున కూడా వీటిని తినకండి..




పైల్స్ లేదా మూలవ్యాధి చాలా మందిని ఇబ్బంది పెట్టే ఒక సాధారణ సమస్య. ఈ వ్యాధితో బాధపడేవారికి మలద్వారం చుట్టూ వాపు, నొప్పి ఉంటుంది. పైల్స్ వచ్చినప్పుడు మలవిసర్జన సమయంలో నొప్పి, దురద, రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సమస్యతో బాధపడేవారు తమ ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఎందుకంటే, కొన్ని ఆహారాలు మలబద్ధకాన్ని పెంచుతాయి. పైల్స్ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తాయి. పైల్స్ లేదా మూలవ్యాధి చాలా మందిని ఇబ్బంది పెట్టే ఒక సాధారణ సమస్య. ఈ వ్యాధితో బాధపడేవారికి మలద్వారం చుట్టూ వాపు, నొప్పి ఎక్కువగా ఉంటుంది. పైల్స్ వచ్చినప్పుడు మలవిసర్జన సమయంలో నొప్పి, దురద, రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సమస్యతో బాధపడేవారు తమ ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఎందుకంటే, కొన్ని ఆహారాలు మలబద్ధకాన్ని పెంచుతాయి. పైల్స్ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తాయి.ఈ వ్యాధి ప్రధానంగా ఆహారపు అలవాట్ల వల్ల వస్తుంది. మలబద్ధకం వల్ల మలవిసర్జన చేయడంలో ఇబ్బంది కలుగుతుంది. ఎక్కువ శక్తిని ఉపయోగించాల్సి వస్తుంది. దీనివల్ల మూలధనం మరింత ఉబ్బి నొప్పి పెరుగుతుంది. అందువల్ల, మూలధనంతో బాధపడేవారు కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండటం చాలా ముఖ్యం.పైల్స్ రోగులు ఫైబర్, నీరు, సహజ లూబ్రికేషన్ ఉన్న ఆహార పదార్థాలను తినాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇది మలాన్ని మృదువుగా చేస్తుంది. నొప్పిని తగ్గిస్తుంది. పైల్స్ రోగులు ఏమి తినాలో? ఏమి తినకూడదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. అలాంటి వారు ఏ ఆహారాలకు దూరంగా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం...పైల్స్ ఉన్న వారు స్పైసీ ఫుడ్ నివారించాలి. ఎందుకంటే ఇవి పైల్స్ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తాయి. స్పైసీ ఫుడ్ జీర్ణవ్యవస్థను చికాకుపెడుతుంది. ఇది పైల్స్ వాపును పెంచుతుంది. నొప్పి, దురదను పెంచుతుంది.ప్రాసెస్డ్ ఫుడ్ జంక్ ఫుడ్ పిజ్జా, బర్గర్లు, చిప్స్, శుద్ధి చేసిన పిండి వంటి తక్కువ ఫైబర్ ఆహారాలు మలబద్ధకానికి కారణమవుతాయి. ఇవి మలాన్ని కఠినతరం చేస్తాయి. మల విసర్జనను కష్టతరం చేస్తాయి.అధిక ఉప్పు ఉన్న ఆహార పదార్థాలుపైల్స్ రోగులు ఎక్కువ ఉప్పు తినకూడదు. ఎందుకంటే ఉప్పు నీటిని పీల్చుకుని మలం గట్టిపడేలా చేస్తుంది. ఉప్పు, చక్కెర, డబ్బా ఆహారాలు పైల్స్ రోగుల ఆరోగ్యానికి హానికరం. అవి మలబద్ధకం సమస్యను పెంచుతాయి.మాంసం, అధిక ప్రోటీన్ మాంసం, అధిక ప్రోటీన్ ఆహార పదార్థాలు జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. దీనివల్ల మలబద్ధకం వస్తుంది. ఇది పైల్స్ రోగులకు మంచిది కాదు.అరటి, జామకొన్ని పండ్లలో టానిన్ లేదా గట్టి ఫైబర్ ఉంటుంది. ఇవి మలబద్ధకాన్ని పెంచుతాయి. ఇవి మలాన్ని గట్టిగా చేస్తాయి. నొప్పి, వాపును పెంచుతాయి.పైల్స్ రోగులు ఏమి తినాలి?ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలుపైల్స్ తో బాధపడేవారు ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తినాలి. ఫైబర్ మలాన్ని మృదువుగా చేస్తుంది. ప్రేగు కదలికను సులభతరం చేస్తుంది. ఇది పైల్స్ నుండి ఉపశమనం కలిగిస్తుంది. దీని కోసం మీరు ఓట్స్, బ్రౌన్ రైస్, కాయధాన్యాలు, మొక్కజొన్న, చిక్‌పీస్, ఆపిల్స్, బేరి, క్యారెట్లు, బ్రోకలీ, పాలకూర వంటి సాధారణ ధాన్యాలను తినవచ్చు. ఈ ఆహారాలలో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది.పండ్లు, కూరగాయలు కివి, బొప్పాయి, దోసకాయ, గుమ్మడికాయ వంటి తాజా పండ్లు, కూరగాయలలో నీరు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. అవి మలాన్ని మృదువుగా చేయడానికి, ఉబ్బరం తగ్గించడానికి సహాయపడతాయి.ప్రోబయోటిక్స్ పెరుగు, మజ్జిగ వంటి ప్రోబయోటిక్స్ కలిగిన ఆహారాలు పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మలబద్ధకాన్ని తగ్గిస్తాయి.నూనె ఆలివ్ నూనె లేదా అవిసె గింజల నూనె జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. ఇది ప్రేగులకు సున్నితత్వాన్ని అందిస్తుంది.నీరు, ద్రవాలు తగినంత నీరు, ఇతర ద్రవాలు తాగడం వల్ల మలబద్ధకం నివారించవచ్చు. గుర్తుంచుకోండి, ఫైబర్ అధికంగా ఉండే పండ్లు మీరు తగినంత నీరు తాగితేనే ప్రభావవంతంగా ఉంటుంది.

# ఆయుర్వేదం ప్రకారం, వీటిని పొరపాటున కూడా కలిపి తినకూడదు..

మనం చాలా సార్లు రుచి కోసం కొన్ని ఆహారాలను కలిపి తింటాము. అయితే, అవి శరీరంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి. నెమ్మదిగా శరీరానికి హాని కలిగిస్తాయి. కాబట్టి, ఏయే ఆహారాలను కలిపి తినకూడదో.. ఎందుకు తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం..ఆయుర్వేదం ప్రకారం, వీటిని పొరపాటున కూడా కలిపి తినకూడదు.. ఆయుర్వేద నిపుణుల ప్రకారం, కొన్ని ఆహారాలను కలిపి తినకూడదు. ఎందుకంటే అవి శరీరంలో విషపదార్థాలుగా ఉత్పత్తి అవుతాయి. ఇది జీర్ణ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తుంది. అంతేకాకుండా అనేక వ్యాధులకు కూడా కారణమవుతుంది. కాబట్టి, పొరపాటున కూడా వీటిని కలిపి తినకూడదని నిపుణులు సూచిస్తున్నారు. తద్వారా ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావం ఉండదని చెబుతున్నారు.పాలు – ఉప్పు పాలు చల్లగా, తీపిగా ఉంటాయి. ఉప్పు వేడిగా ఉంటుంది. కాబట్టి వాటిని కలిపి తినకూడదు. వాటిని కలిపి తినడం వల్ల చర్మంపై చెడు ప్రభావం ఉంటుంది. ఇది అలెర్జీలు, చర్మ వ్యాధులు వంటి సమస్యలను కలిగిస్తుంది.పాలు – చేపలు ఆయుర్వేదం ప్రకారం, ఎట్టిపరిస్థితిలోనూ పాలు, చేపలు కలిపి తినకూడదు. ఇవి రెండూ వేర్వేరు స్వభావాలను కలిగి ఉంటాయి. ఉదాహరణకు, చేపలు వేడిగా ఉంటాయి. పాలు చల్లగా ఉంటాయి. అటువంటి పరిస్థితిలో వాటిని కలిపి తీసుకోవడం వల్ల శరీరంలో విషం ఏర్పడుతుంది. ఇది చర్మ వ్యాధులు, అలెర్జీలు, తామరకు కూడా కారణమవుతుంది.పండ్లు – పాలు ఆయుర్వేదం ప్రకారం.. పండ్లు, పాలు కలిపి తినకూడదు. ముఖ్యంగా పుల్లని పండ్లను అస్సలు తినకూడదు. జీర్ణక్రియలో సమస్యలను కలిగిస్తాయి. ఇది గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలను కలిగిస్తుంది.గోరువెచ్చని నీరు తేనె తరచుగా కొంతమంది కడుపు నొప్పిని తగ్గించడానికి గోరువెచ్చని నీటిలో తేనె కలిపి తాగుతారు. అయితే, ఇలా తీసుకోవడం మంచిది కాదు. ఆయుర్వేదంలో గోరువెచ్చని నీరు/టీ/పాలతో తేనె తీసుకోవడం నిషేధం. తేనెను ఎప్పుడూ వేడి చేయకూడదు. వేడి చేసినప్పుడు అది విషంలా మారుతుంది. ఇది జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తుంది.తేనె – నెయ్యి తేనెను నెయ్యితో కూడా తినకూడదు. నెయ్యి తేనెను సమాన పరిమాణంలో కలిపి తీసుకుంటే, అది శరీరానికి విషపూరితం కావచ్చు. ఇది శరీరంలో టాక్సిన్ ఏర్పడటానికి, అసమతుల్యతకు దారితీస్తుంది. కాబట్టి, వీటిని కలిపి తీసుకోకండి.








# 2000 మంది మధ్యలో తారక్!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో భారీ యాక్షన్ థ్రిల్లర్ గా 'డ్రాగన్' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. చిత్రీకరణలో ఎన్టీఆర్ సహా ప్రధాన పాత్ర ధారులంతా పాల్గొంటున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీలో చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో భాగంగా ఎన్టీఆర్ పై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. 2000 మంది జూనియర్ ఆర్టిస్టుల మధ్య లో తారక్ ఉన్న సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. దీంతో ఇది భారీ సన్నివేశమని తెలుస్తోంది. ఇంత మంది మధ్యలో తారక్ ఇంత వరకూ ఏ సినిమా కోసం పని చేయలేదు. గతంలో 'ఆర్ ఆర్ ఆర్' చిత్రీకరణలో పాల్గొన్నారు. ఆ సన్నివేశాల్లో వందల మంది మాత్రమే పాల్గొన్నారు. రెండు వేల మంది మధ్యలో సీన్స్ అంటే? ఈ సన్నివేశం ప్రత్యేకత హైలైట్ అవుతుంది. పీరియాడిక్ మాస్ యాక్షన్ కథతో కూడా సబ్జెక్ట్ కావడంతోనే భారీ కాన్వాస్ పై తెరకెక్కి స్తున్నారు. ఈ సినిమా కోసం తారక్ బాగా సన్నబడిన సంగతి తెలిసిందే. శారీరకంగా చాలా మార్పులు తీసుకొచ్చాడు. మునుపటి కంటే మరింత సన్నరివ్వలా తయారయ్యాడు. అందుకోసం ప్రత్యేకమైన డైట్ ఫాలో అయ్యారు. దీంతో వెయిట్ లాస్ బాగా జరిగింది. ఈ నేపథ్యంలో తారక్ లుక్ ఎలా ఉంటుంది? అన్న దానిపై ఆసక్తి నెలకొంది. మీడియా కెమెరాల్లో కనిపించినా? డ్రాగన్ లుక్ ఎలా ఉ ంటుంది? అన్న దానిపై అంతకంతకు ఆసక్తి రెట్టింపు అవుతుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ కోసం ఫ్యాన్స్ ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తున్నారు. ఇందులో తారక్ కి జోడీగా కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ నటిస్తోంది. మరి ఈ సినిమాలోనైనా హీరో-హీరోయిన్ మధ్య రొమాంటిక్ సన్నివేశాలకు డైరెక్టర్ చాన్స్ తీసుకుంటాడా? 'కేజీ ఎఫ్','సలార్' తరహాలోనే హీరోయిన్ పాత్రను పరిమితం చేస్తాడా? అన్నది చూడాలి. వచ్చే ఏడాది జూన్ లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.




# స్టార్ హీరోయిన్ 25 ఏళ్ల కెరీర్‌ని నడిపించినది?

"ఒక నటి నిజమైన కొలత ఇన్‌స్టాగ్రామ్ లైక్‌లు లేదా రెడ్ కార్పెట్ అప్పియరెన్స్ కాదు..క్రాఫ్ట్ నా ఆయుధం" అని ప్రకటించారు సీనియర్ నటి కరీనా కపూర్ ఖాన్. హిందీ చిత్ర పరిశ్రమలో 25 ఏళ్ల అద్భుతమైన ప్రయాణాన్ని గుర్తు చేస్తూ, కరీనా కపూర్ ఖాన్ (44) జూన్ 2025లో ది నోడ్ మ్యాగజైన్ ముఖచిత్రాన్ని అలంకరించారు. నిజాయితీగా కరీనా తనను ముందుకు నడిపిస్తున్న సూపర్ పవర్ గురించి, సంవత్సరాలుగా ఇండస్ట్రీలో ఏమి మారిందో కూడా మాట్లాడింది. ఇద్దరు బిడ్డలకు తల్లి అయినా నటనలో మెరుపులు మెరిపించడంలో వెనక్కి తగ్గని ఈ బ్యూటీ, నటన పరంగా ప్రదర్శించే సామర్థ్యమే నటీనటులకు గౌరవాన్ని పెంచుతాయని అన్నారు. కభీ ఖుషీ కభీ ఘమ్, జబ్ వి మెట్, క్రూ సహా ఎన్నో చిత్రాలలో నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను పోషించిన కరీనా ఈ పాత్రలతో తాను వ్యక్తిగతంగా సంతృప్తి చెందానని తెలిపారు. కమర్షియల్ సినిమాలతో పాటు, డిజిటల్ సిరీస్ లకు ప్రాధాన్యతనిస్తున్న బెబో డెప్త్ ఉన్న పాత్రల వైపు ఎక్కువగా ఆకర్షితురాలవుతానని తెలిపింది. నన్ను నేను సవాల్ చేసుకునే, ఉత్తేజపరిచే పాత్రలు చేస్తాను. నేను నా శక్తిని, నా ప్రతిభను, నన్ను నేను కాపాడుకోవాలనుకుంటున్నాను.. అని కూడా బెబో వ్యాఖ్యానించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే, కరీనా చివరిసారిగా క్రూలో కనిపించింది. ఆ తర్వాత సింగం ఎగైన్‌లో కనిపించింది. ఇవి రెండూ 2025లో విడుదలయ్యాయి. తదుపరి దైరాలో కనిపిస్తుంది. మేఘనా గుల్జార్ దీనికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా నటిస్తున్నారు.




# ఆ రెండిటి మీద శ్రీలీల ఆశలు..?



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల ఇలా వచ్చి అలా తన యాక్టింగ్ డ్యాన్స్ లతో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ధమాకా హిట్ తో టాప్ లీగ్ లోకి వెళ్లిన శ్రీలీల ఆ వరుసలోనే స్టార్ అవకాశాలు తెచ్చుకుంది. చేసిన సినిమాలు కొన్ని ఫ్లాప్ అవ్వడం వల్ల అమ్మడికి షాక్ తగిలినట్టు అయ్యింది. ఒకటి రెండు ఛాన్స్ లు చేతిదాకా వచ్చి చేజారాయి. ఐతే ఇక అమ్మడి పని అయిపోయిందా అనుకునే సరికి మళ్లీ పుంజుకుంటుంది. శ్రీలీల తెలుగులో రెండు సినిమాలు చేస్తుంది. అందులో ఒకటి మాస్ జాతర కాగా మరొకటి లెనిన్. ఈ రెండు సినిమాలు కూడా మంచి అంచనాలతో వస్తున్నాయి. అఖిల్ సరసన మొదటిసారి జత కడుతున్న శ్రీలీల లెనిన్ అంటూ రాబోతుంది. సినిమా టీజర్ ఇంప్రెస్ చేయగా సంథింగ్ స్పెషల్ గా ప్రాజెక్ట్ ఉండేలా ఉ ంది. మరోపక్క మాస్ జాతర సినిమా కూడా రవితేజ మార్క్ మాస్ ఎంటర్టైనర్ గా వస్తుందని తెలుస్తుంది. ఈ రెండు సినిమాల మీదే శ్రీలీల తన ఆశలన్నీ పెట్టుకుంది. తెలుగులో మళ్లీ వరుస అవకాశాలు రావాలంటే మాత్రం ఇవి హిట్టు పడాల్సిందే. టాలీవుడ్ లో కాకుండా శ్రీలీల కోలీవుడ్ లో పరాశక్తి సినిమా చేస్తుంది. శివ కార్తికేయన్ హీరోగా సుధ కొంగర డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఆ మూవీపై కూడా ఇంట్రెస్టింగ్ బజ్ నడుస్తుంది. వీటితో పాటు బాలీవుడ్ లో కార్తీక్ ఆర్యన్ తో శ్రీలీల ఆషికి 3 సినిమా చేస్తుంది. ఆషికి 2 ఎంత పెద్ద హిట్టైందో తెలిసిందే. ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ ఆషికి 3 వస్తుంది. ఆ సినిమాలో శ్రీలీల ఛాన్స్ అందుకోవడం గొప్ప విషయం. ఈ సినిమా అంచనాలను అందుకుంటే మాత్రం శ్రీలీల బాలీవుడ్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకునే ఛాన్స్ ఉంది. ఇవే కాకుండా మరో రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుంది. ఐతే అక్కడ ఇక్కడ ఏమో కానీ శ్రీలీల మాత్రం తెలుగులో తన సత్తా చాటాలని చూస్తుంది. ఎందుకంటే తెలుగులో చేస్తున్న పాన్ ఇండియా సినిమా ఛాన్స్ అందుకుంటే నేషనల్ వైడ్ గా పాపులారిటీ తెచ్చుకునే అవకాశం ఉందని అలా సెట్ చేస్తుంది అమ్మడు. మరి అమ్మడి ప్రయత్నాలు ఎంతవరకు వర్క్ అవుట్ అవుతాయో చూడాలి.

# విశ్వక్ ఫంకి ప్లానింగ్ ఏంటో..?


: మాస్ కా దాస్ విశ్వక్ సేన్ లైలా తర్వాత చేస్తున్న సినిమా ఫంకీ. లైలా అంచనాలను అందుకోకపోవడంతో ఈసారి ష్యూర్ షాట్ హిట్ టార్గెట్ తో వస్తున్నాడు విశ్వక్ సేన్. విశ్వక్ ఫంకీ సినిమాను జాతిరత్నాలు దర్శకుడు అనుదీప్ కెవి డైరెక్ట్ చేస్తున్నాడు. శివ కార్తికేయన్ తో ప్రిన్స్ సినిమా తర్వాత విశ్వక్ తో సినిమా చేస్తున్న అనుదీప్ ఈ సినిమా కూడా తన మార్క్ ఎంటర్టైనర్ గా ఉంటూనే విశ్వక్ సేన్ మాస్ ఫ్యాన్స్ కోరుకునే అంశాలను పొందుపరుస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా డ్రాగన్ బ్యూటీ కయదు లోహార్ ని ఫిక్స్ చేశారు. అంతకుముందే శ్రీ విష్ణుతో అల్లూరి సినిమా చేసిన కయదుని అప్పుడు మనోళ్లు పట్టించుకోలేదు. కానీ డ్రాగన్ సినిమాలో ఆమె గ్లామర్ పర్ఫార్మెన్స్ అన్నీ ఆమెను మళ్లీ ట్రాక్ లోకి వచ్చేలా చేశాయి. డ్రాగన్ తర్వాత కయదుకి అటు తమిళంలో కూడా క్రేజీ ఆఫర్స్ వస్తున్నాయి. ఆల్రెడీ అక్కడ శింబు నెక్స్ట్ సినిమాలో ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. విశ్వక్ సేన్ తో కయదు జోడీ తెలుగు ఆడియన్స్ ఆలస్యం అలా ఆరు నెలల్లో పూర్తి చేసి రిలీజ్ చేస్తాడు. మరి విశ్వక్ సేన్ ఫంకీ విషయంలో ప్లానింగ్ ఎలా ఉందో తెలియాల్సి ఉంది. ఫంకీ సినిమా ఈ ఇయర్ లోనే రిలీజ్ ఉండే ఛాన్స్ ఉంది. ఐతే అది దసరా తర్వాత తెస్తారా లేదా డిసెంబర్ లో ప్లాన్ చేస్తారా అన్నది తెలియాల్సి ఉంది. విశ్వక్ సేన్, అనుదీప్ ఇద్దరి కాంబినేషన్ లో రాబోతున్న ఫంకీ కచ్చితంగా మాస్ కా దాస్ ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు. ఫంకీతో హిట్ ట్రాక్ ఎక్కితే మాత్రం విశ్వక్ సేన్ నెక్స్ట్ సినిమాలు కూడా అదిరిపోయేలా ప్లాన్ చేస్తాడని చెప్పొచ్చు. విశ్వక్ సేన్ సినిమాలు రిలీజ్ ముందు బాగానే బజ్ ఏర్పరచుకుంటాయి కానీ రిలీజ్ తర్వాత ఆశించిన ఫలితాన్ని అందుకోవట్లేదు.






# మెగా-మాస్ పోటీ.. అనార్కలి నిలిచేనా?

మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర సినిమాను ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసిన మేకర్స్ వీఎఫ్ఎక్స్ వర్క్ చేస్తున్నారు. ఈ ఏడాది చివరి వరకు చిరంజీవి విశ్వంభర తో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. విశ్వంభర సినిమా ఏ సమయంలో వచ్చినా చిరంజీవి తదుపరి సినిమా ను మాత్రం కచ్చితంగా 2026 సంక్రాంతికి విడుదల చేయడం కన్ఫర్మ్. ఇప్పటికే దర్శకుడు అనిల్ రావిపూడి ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించాడు. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబో మూవీ జెట్ స్పీడ్‌తో షూటింగ్ జరుపుకుంటుంది. కనుక సంక్రాంతి రేసు నుంచి తప్పుకోవడం అనేది అసాధ్యం. 2026 సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబో మూవీ రానున్న నేపథ్యంలో చిన్న సినిమాలు విడుదల ఉండక పోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అయింది. కానీ షాకింగ్‌గా మాస్ మహారాజా రవితేజ నుంచి 2026 సంక్రాంతికి రాబోతున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. కిషోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ హీరోగా ఒక సినిమా రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమాకు సంబంధించిన షూటింగ్ ఇంకా ప్రారంభం కానప్పటికీ సినిమాను వచ్చే సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. ఈ ఏడాదిలో రవితేజ మాస్ జాతర సినిమాను విడుదల చేయబోతున్నారు. అందుకు సంబంధించిన ప్రకటన వచ్చింది. రవితేజ హీరోగా కిషోర్ తిరుమల దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా లో కేతిక శర్మ, ఆషికా రంగనాథ్ హీరోయిన్స్‌గా నటించబోతున్నారు. ఈ విషయమై అధికారికంగా ప్రకటన వచ్చేసింది. ఈ సినిమాకు ఉన్న బజ్ నేపథ్యంలో సంక్రాంతికి విడుదల చేయడం అనేది మంచి నిర్ణయం అంటూ అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొందరు మాత్రం చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబో మూవీకి పోటీ అంటే కచ్చితంగా స్వయంగా తమ సినిమాను కిల్ చేసుకోవడమే అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు. బాలకృష్ణ డాకు మహారాజ్ సినిమా 2025 సంక్రాంతికి విడుదల అయ్యి సంక్రాంతికి వస్తున్నాం సినిమా కారణంగా ఎంతగా నష్టపోయిందో మనకు తెలిసిందే. ఆషికా రంగనాథ్, కేతిక శర్మలు హీరోయిన్‌లుగా నటించబోతున్న అనార్కలి సినిమాతో మాస్ మహారాజా మరోసారి తన మాస్ యాంగిల్‌ను చూపించబోతున్నాడు. అదే సమయంలో చిరంజీవి వింటేజ్ లుక్‌తో, పూర్తి స్థాయి ఎంటర్‌టైన్‌మెంట్‌తో అనిల్ రావిపూడి సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. అనిల్ రావిపూడి ట్రాక్ రికార్డ్, అది కాకుండా సంక్రాంతికి ఆయన జోరు ముందు రవితేజ అనార్కలి నిలిచేనా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ మధ్య కాలంలో మంచి సినిమాలను కాస్త సేఫ్ జోన్‌లో విడుదల చేస్తేనే తప్ప వసూళ్లు వచ్చే పరిస్థితి లేదు. కనుక మినిమం గ్యాప్‌తో సినిమాను విడుదల చేస్తే బాగుంటుంది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**